


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 125 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ మంగళవారం 14 ఆదివారం 2025 పేజీలు : 12 వెల : 2/-



# సంక్రాంతి సంబరాలు షురూ..!

**విశ్వంవాయిస్ న్యూస్ ప్రతినిధి :** సంక్రాంతి పండగకు తెలుగువారి హృదయాల్లో ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. సంక్రాంతి వచ్చిందంటే చాలు ఊరువాడ అంతా ఏకమవుతుంది. అమరావతి: సంక్రాంతి పండగకు తెలుగువారి హృదయాల్లో ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. సంక్రాంతి వచ్చిందంటే చాలు ఊరువాడ అంతా ఏకమవుతుంది. దేశ, విదేశాల్లో ఉన్నవారు సైతం స్వగ్రామాలకు బయలుదేరుతారు. సంవత్సరం మొత్తం ఉద్యోగ, ఉపాధి నిమిత్తం వివిధ ప్రాంతాల్లో ఉన్నప్పటికీ ఈ పండగ నాటికి కుటుంబసభ్యులు, బంధువులు, గ్రామస్థులతో గడిపేందుకు సొంత ఊళ్లకు చేరుకుంటారు. పిండి వంటలు, కోడి పందేలు, ఎడ్ల పందేలు అంటూ సంబరాలు చేసుకుంటారు. మహిళలు రంగురంగుల రంగవల్లులతో ఆకట్టుకుంటారు. అయితే సంక్రాంతి అంటే ముందుకు గుర్చొచ్చేది రైతులు. ఆరుగాలం పండించిన పంట చేతికి రావడంతో వాళ్లు సంతోషంగా సంక్రాంతిని జరుపుకుంటారు. మకర సంక్రాంతి రోజున భగీరథుడు తన తపస్సుతో గంగాదేవిని

మిగతా 2







## త్రివేణి సంగమం
# భక్తజన సంద్రం



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళా ప్రారంభమైంది. త్రివేణి సంగమంలో (గంగ, యమున, సరస్వతి) పుష్య పౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం తెల్లవారుజామున భక్తులు తొలి స్నానాలు ఆచరించడంతో 45 రోజులు సాగే ఈ మహాపర్వానికి తెర లేచింది. వాయిద్యాల చప్పుళ్లు, భజనలతో సంగమ తీరం అలౌకిక ఆధ్మాత్మిక శోభను సంతరించుకుంది. జై గంగామయి, జై శ్రీరామ్, హరహర మహాదేవ... అంటూ

మిగతా 2

## బిలియనీర్ల
# గుప్పిట్లో దేశం
## కాంగ్రెస్ తొలి ర్యాలీలో రాహుల్



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌పై లోక్‌సభలో ప్రతిపక్ష రాహుల్ గాంధీ ఘాటు విమర్శలు గుప్పించారు. ద్రవ్యోల్బణాన్ని అరికట్టడంలో మోదీ, కేజ్రీవాల్ విఫలమయ్యారని తప్పుపట్టారు. ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరిందని, పేదవాళ్లు మరితం పేదలుగా మారుతుంటే, సంపన్నులు మరింత సంపన్నులవుతున్నారని అన్నారు. "ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అరవింద్ కేజ్రీవాల్ ఒక్కసారైనా అదానీ గురించి మాట్లాడటం మీరు చూశారా? బిలియనీర్ల దేశం మాకవసరం లేదు" అని రాహుల్ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి రాహుల్ సోమవారంనాడు

మిగతా 2

## పన్ను ఎగవేతదారుల వేటకు
# ఇంటర్‌పోల్ సాయం




**ముంబై/న్యూఢిల్లీ :** పన్ను ఎగవేతదారుల భరతం పట్టేందుకు ఇంటర్‌పోల్ సాయం తీసుకోవాలని ఆదాయపన్ను శాఖ నిర్ణయించింది. ప్రస్తుతం ఎక్కడు న్నారు? వారి గుర్తింపు? రహస్య ఆస్తులు తదితర సమాచారాన్ని పొందడానికి ఇంటర్‌పోల్ సాయం తీసుకోవాలని ప్రణాళికలు రూపొందించింది. అధికారిక నేర పరిశోధనకు ముందు వారి బ్యాంకు ఖాతాలను స్తంభింపచేయడం తదితర చర్యలను వేగవంతం చేయడమే దీని లక్ష్యం. ఇప్పటికే ఈ విషయాల్లో అంతర్జాతీయ సహకారం కోసం ఎంఎల్‌ఏ(మ్యూచువల్ లీగల్ అసిస్టెన్స్) ఒప్పందాలు, ఎల్‌ఆర్(లెటర్ రొగేటరీ)లను భారత్ వినియోగించుకుంటోంది. భారత్‌కు సుమారు 42 దేశాలతో ఎంఎల్‌ఏ ఒప్పందాలు ఉన్నాయి. ఎల్‌ఆర్‌ను ఇతర దేశాలకు పంపడం ద్వారా ఆ దేశాల సహకారం పొందుతారు. ఈ విషయంలో తాజాగా 194 సభ్యదేశాలతో ప్రపంచ అతిపెద్ద అంతర్జాతీయ పోలీసు సంస్థగా ఉన్న ఇంటర్‌పోల్ సాయం తీసుకోవాలని ఐటీశాఖ నిర్ణయించింది.

మిగతా 2



# కో అంటే కోట్లు

- తొలిరోజే రూ.300 కోట్ల పందేలు..
- పలు జిల్లాల్లో కోడి పందేల జోరు
- పందెం రాయుళ్ల హుషారు..
- కొందరికి బుల్లెట్ల కానుక
- లక్షల సంఖ్యలో తరలివచ్చిన జనం..



**విశ్వంవాయిస్ న్యూస్ ప్రతినిధి :** తెలుగు వారి అతి పెద్ద మూడు రోజుల పండుగ సంక్రాంతిలో తొలిరోజైన సోమవారం భోగి.. కోడి పందేలు, గుండాట, పేకాట, మందు, విందు, చిందులతో వైభోగంగా సాగిపోయింది. ఉమ్మడి గోదావరి జిల్లాలతోపాటు ఉమ్మడి గుంటూరు, కృష్ణాజిల్లాల్లోనూ కోడి పందేలు జోరుగా సాగాయి. మూడు రోజుల పండుగలో తొలిరోజే సుమారు రూ.300 కోట్ల మేరకు పందెం రాయుళ్లు పందేలొడ్డడం గమనార్హం. గోదావరి జిల్లాల్లో వేసిన భారీ బరులను వీక్షించేందుకు లక్షల సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు. పలు బరుల్లో పలువురు ప్రజాప్రతినిధులు సైతం సందడి చేశారు. కోడి పందేలను వీక్షించిన వారు కొందరైతే.. నేరుగా కోళ్లతో పందేలకు దిగిన వారు మరికొందరు! వెరసి భోగి వైభోగంగా జరిగిపోయింది!!

**పశ్చిమలో 100 కోట్లు!**


పశ్చిమగోదావరి జిల్లాలో రూ.కోట్లు చేతులు మారాయి. భీమవరం, ఉండి మండలాల్లో ఒక్కొక్క కోడి పందెం రూ.5 లక్షల వరకు వెళ్లింది. జిల్లా వ్యాప్తంగా భోగి పండుగ రోజే పందెం రాయుళు రూ.100 కోట్ల వరకు పందేలు కాసినట్టు అంచనా. పెదఅమిరం, సీసలి, అయిభీమవరం, తాడేరు, కలగంపూడి, గొల్లవానితిప్ప, తాడేపల్లిగూడెంలో పెద్ద బరులను నిర్వహించారు. కలగంపూడిలో పోటీ పోటీగా బరులు ఏర్పాటు చేశారు. తాడేపల్లిగూడెంలో ముసుగు పందెం రూ.25 లక్షల వరకు పలికింది. ముసుగు పందెం అంటే ముందుగా కోళ్లను చూపించరు. పందెం ఖరారైన తర్వాత కోళ్లను బరిలోకి దింపుతారు. ఇక గుండాట, కోతముక్క ఆటలు జోరుగా సాగాయి. హాస్య నటుడు కృష్ణ భగవాన్ పోటీలను ఆసక్తిగా తిలకించారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఊరూరా బరులు వెలిశాయి. పెద అమిరంలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావులు సంప్రదాయ 'డింకీ పందేల'ను స్వయంగా ప్రారంభించారు.

**ఉమ్మడి తూర్పులో**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పందేల జాతర ఘనంగా జరిగింది. తొలిరోజు కోడిపందాలు, గుండాట, కోతాటతో కలిపి రూ.175 కోట్లకుపైగా వ్యాపారం సాగినట్టు సమాచారం. బరులు ఏర్పాటు చేసిన చోట టెంట్లు వేశారు. విందు,

మిగతా 2

# పోలవరంలో ముందే సంక్రాంతి




- నిర్వాసితులకు రూ.996 కోట్ల పరిహారం జమ
- జగన్ జమానాలో ఐదేళ్లూ ఎదురుచూపులే
- అదనంగా 'పది లక్షల' హామీ నీటిమూటలే
- బ్యాంకు మెసేజ్‌లు చూశాక గిరిజనుల హర్షం

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** గత జగన్ ప్రభుత్వంలో ఐదేళ్లూ కళ్లు కాయలు కాసేలా ఎదురు చూసినా పరిహారం అందలేదు. ఎకరాకు అదనంగా పది లక్షల చెల్లిస్తానన్న జగన్ హామీ కూడా నీటిమూటలైంది. కూటమి ప్రభుత్వం ఇప్పుడు

మిగతా 2

# పేదలు లేకుండా బాబు మంత్రం



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో పేదరికం పోవడానికి పీ 4 ఫార్ములాను బాబు ప్రకటించారు. నిజానికి ఇది ఎన్నికల ముందు బాబు చెప్పినదే. ఏపీలో పేదలు లేకుండా చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తనదైన మంత్రంతో ముందుకు వస్తున్నారు. ఆయన ఏపీలో రానున్న రోజులలో పేదరికమే ఉండకూడదని కోరుకుంటున్నారు. అంతే కాదు వారి జీవితాలలో సరికొత్త సంక్రాంతి రావాలని ఆశిస్తున్నారు. ఏపీలో పేదలు లేకుండా ఎలా అంటే బాబు దగ్గర అటువంటి మంత్ర దండం ఉందా అంటే ఉంది అని అంటున్నారు. ఎన్నో పదునైన వ్యూహాలకు చిరునామా అయిన చంద్రబాబు ఇపుడు పేదరికం సమూలంగా లేకుండా చేస్తాను అంటున్నారు. నమ్మి తీరాల్సిన ప్లాన్ తో ఆయన ముందుకు వస్తున్నారు. ఏపీలో పేదరికం పోవడానికి పీ 4 ఫార్ములాను బాబు ప్రకటించారు. నిజానికి ఇది ఎన్నికల ముందు బాబు చెప్పినదే. పేదలను సంపన్నులు చేస్తాను అని బాబు ఒక కీలక హామీ ఇచ్చి ఉన్నారు. అది ఇపుడు కొత్త సంక్రాంతి వేళ ఆయన మరోమారు బయట పెట్టారు. పీ 4 అంటే ఏంటో బాబు వివరిస్తూనే

మిగతా 2

# ఇదీ.. మా సత్తా
## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు మాసాల్లోనే అభివృద్ధిని పరుగులు పెట్టించామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనకు ప్రస్తుత తమ ఆరు మాసాల పాలనకు ముడిపెట్టి ఆయన సోషల్ మీడియాలో సుదీర్ఘ పోస్టు పెట్టారు. ఏయే రంగాల్లో ఎంతెంత అభివృద్ధి జరిగిందన్న విషయాన్ని ఆయన గణాంకాలతోపాటు వివరించారు. తాము ఆరు మాసాల్లోనే చేసిన అభివృద్ధిలో వీసమెత్తు కూడా.. వైసీపీ

మిగతా 2

# కిషన్‌రెడ్డి ఇంట సంక్రాంతి
## మోదీ, చిరు సందడి..
## మెగాస్టార్‌కు ప్రధాని ప్రాధాన్యం



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఢిల్లీలోని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అధికార నివాసంలో సంక్రాంతి సంబురాలు కన్నుల పండుగగా జరిగాయి. వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. కార్యక్రమంలో సినీ నటుడు చిరంజీవి పాల్గొనడం విశేషమైతే, కార్యక్రమం ఆద్యంతం ఆయనకు మోదీ ప్రాధాన్యమివ్వడం మరీ విశేషం! భోగి సందర్భంగా

మిగతా 2

# జగన్ తగ్గడం సరే !
## నాయకుల మాటేంటి?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** నేను మారాను.. నేనేమిటో తెలుసుకున్నాను.. ఇక నుంచి గ్యాపులు రాకుండా లేకుండా చూసుకుంటాను. అని వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ తన పరివారానికి హామీ ఇస్తున్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయిన దరిమిలా వైసీపీ అధినేత చాలా వరకు తనను తాను తగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నారు. కొన్ని రోజులు బింకానికి పోయినా.. పట్టుదలలకు ప్రాధాన్యం ఇచ్చినా

మిగతా 2

# కత్తులు దూసిన కోళ్లు



## ఎడిటర్ వాయిస్

# మత విద్వేషం

పావురాలు స్వేచ్ఛగా ఎగురుతుంటాయి. 'మనం గుడి, మసీదు, చర్చి, గురుద్వారాలన్నిటి మీదా వాలుతాం. అక్కడ కనిపించిన గింజలు ఏరుకుని తింటాం. మనలాగే మనుషులు కూడా వాటిలో తిరుగుతూ%ప్రార్థనలు చేస్తుంటారు కానీ, వాళ్లలో వాళ్లు తన్నుకుంటారెందుకు? మన పావురాల్లో అలాంటి కొట్లాటలు, రాళ్ళు విసరడాలు, నరికి చంపడాలు ఉండవు కదమ్మా?' అని ఓ బుల్లి పావురం తల్లి పావురాన్ని అడిగిందట. 'మనం మనుషుల కన్నా ఎంతో ఎత్తుకు ఎదిగిన వాళ్ళం. పైపైకి ఎగిరినకొద్దీ అందమైన, అద్భుతమైన దృశ్యాల్ని చూస్తాం! మనది స్వేచ్ఛా ప్రపంచం. జీవరాశులన్నింటిలోనూ మనుషులు వివేకం, విజ్ఞానం కలిగినవాళ్లే గానీ%వాళ్ల చుట్టూ కుల, మత, జాతి, లింగ, వర్గ, వర్ణ, ప్రాంతాల వంటి ఎత్తైన అడ్డు గోడలు కట్టుకుని, తమ వివేకానికి, విజ్ఞానానికి మకిలి పట్టించుకుంటున్నారు' అని చెప్పింది తల్లి పావురం. 'మతము మత్తుగూర్చు మార్గమ్ము కారాదు/ హితముగూర్చవలయు నెల్లరకును/ హితము గూర్పలేని మతము మానగవలె' అంటారు పోతులూరి వీరబ్రహ్మం. మతం మనుషుల్ని కలపాలేగాని, ద్వేషం పెంచేదిగా వుండరాదు. మతం మనుషుల మధ్య వుండే అడ్డుగోడల్ని పగులగొట్టాలి. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో గత దశాబ్ద కాలంగా మనుషుల్ని విభజించే, భయాన్ని సృష్టించే, మన సమాజంలోని పెద్ద సెక్షన్‌ను వేరు చేసే విద్వేష రాజకీయాలను చూస్తున్నాం. 'రామరాజ్యమంటే నా దేశం హిందూ రాజ్యం కాదు. రామరాజ్యమంటే దైవ పాలన. భూమిపై దేవుని రాజ్యం' అంటారు గాంధీజీ. కానీ, భారత దేశాన్ని విద్వేష సునామీ ముంచెత్తుతోంది. సామాజిక జీవనంలో మత విద్వేషం బుసలు కొడుతున్న దేశాల్లో భారత్ ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉందని 'ప్యూ రీసెర్చ్ సెంటర్' తాజా నివేదిక వెల్లడించింది. 198 దేశాల్లో 'సామాజిక వర్గాల మధ్య శత్రుత్వ భావన (ఎస్‌హెచ్‌ఐ)' అన్న అంశంపై అధ్యయనం చేసిన 'ప్యూ' సంస్థ తాజా ఇండెక్స్ ప్రకారం భారత్ 9.3 పాయింట్లతో తొలి స్థానంలో ఉండటం అత్యంత విషాదం. 2024కి సంబంధించి దేశంలోని ప్రముఖ ఆంగ్లపత్రికల క్లిప్పింగ్‌లను పరిశీలిస్తే.. దేశవ్యాప్తంగా మతపరమైన హింసాకాండ 84 శాతం పెరిగిందని 'సెంటర్ స్టడీ ఆఫ్ సొసైటీ అండ్ సెక్యులరిజం' నివేదిక తెలిపింది. 2024 లోనే భారత్‌లో క్రైస్తవులపై 834 దాడులు, హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయని యూసీఎఫ్ విడుదల చేసిన సమాచారం బట్టి తెలుస్తోంది. ఈ మధ్యనే కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌పై విషం చిమ్మిన సంగతి తెలిసిందే. ఇక ప్రధాని మోడీ.. దేశంలోని ముస్లింలు, మైనారిటీలకు వ్యతిరేకంగా చేసిన విద్వేష ప్రసంగాలు కోకొల్లలు. మతోన్మాద ఘటనలు నానాటికీ పెరుగుతున్నాయన్నది మన జీవితానుభం. ఇది మెజార్టీ లేదా మైనార్టీ మతోన్మాదం ఏదైనా ప్రమాదకరమే! సమాజంలోని మనమంతా ఒక్కటే. మనకు కావాల్సింది సమతా ధర్మం. ఏ మతాన్ని విశ్వసిస్తారు, ఏ దేవుడ్ని పూజిస్తారన్నది వ్యక్తిగతం. అది ఇంటి లోపలే వుండాలి. గడప దాటితే మనమంతా భారతీయులం. ఎవరి స్వేచ్ఛ



వారిది. కాదనే హక్కు ఎవరికీ లేదు. 'మతమన్నది నా కంటికి మసకైతే/ మతమన్నది నా మనసుకు మబ్బయితే/ మతం వద్దు గీతం వద్దు-మాయా మర్మం వద్దు' అన్న దేవులపల్లి కృష్ణశాస్త్రి మానవత్వంపై నమ్మకమున్న కవి. కనుకనే మతాన్ని తీవ్రంగా నిరసించాడు.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

## సంక్రాంతి సంబరాలు షురూ..!

భువిపైకి తీసుకొచ్చాడని పురాణాలు చెబుతున్నాయి. తన పూర్వీకులకు తర్పణం సమర్పించేందుకు గంగమ్మను ఆయన భూమిపైకి తెచ్చినట్లు నమ్ముతారు. భగీరథుడు తపస్సు మెచ్చి గంగమ్మ మకర సంక్రాంతి రోజున పుడమిపైకి దిగినట్లు చెబుతుంటారు. అందుకే మకర సంక్రాంతి నిర్వహించుకుంటారని హిందూ విశ్వాసులు నమ్ముతారు. సూర్య భగవానుడు ప్రతినెలా ఒక్కో కార్తెలోకి ప్రవేశిస్తుంటాడు. ఈ నేపథ్యంలో ధనస్సు రాశి నుంచి ఆయన మకర రాశిలోకి సంచరించేటప్పుడు దిశను మార్చుకుని ఉత్తర దిక్కుగా సంచరిస్తాడు. అందుకే దీనిని ఉత్తరాయణ పుణ్యకాలం అని పిలుస్తారు.

**సంక్రాంతి పండగ.. రైతులు ఏం చేస్తారంటే..**

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి శోభ మొదలైంది. ఈ పండగ అంటేనే భోగి మంటలు, రంగురంగుల ముగ్గులు, కోడి పందేలు, ఎడ్ల పందేలు, పిండి వంటలు గుర్తొస్తాయి. ఇక అన్నదాతలు ఆరుగాలం పండించిన పంటలు ఇంటికి రావడంతో సంబరాలు మొదలవుతాయి. కష్టపడి పండించిన ధ్యానం ఇంటికి చేరడంతో రైతన్నలు ఆనందంతో సంక్రాంతిని ఘనంగా నిర్వహిస్తారు. భోగి రోజు ఉదయాన్నే లేచి నువ్వుల నూనెను శరీరానికి పట్టిస్తారు. మంచిగా మర్దనా చేసి అనంతరం తలంటు స్నానం చేస్తారు. ఆ తర్వాత పాత వస్తువులు, పిడకలతో ఉదయాన్నే భోగి మంటలు వేస్తారు. తమ జీవితాలు, ఇంట్లో జరిగిన చెడును ఆ మంటల్లో కాల్చివేస్తున్నట్లు భావిస్తారు. అలాగే ఆవు పిడకలు మంటల్లో వేసి కాల్చడం వల్ల హానికరమైన బ్యాక్టీరియా నశిస్తుందని నమ్ముతారు. ఇక భోగి రోజు కొత్తగా తెచ్చిన ధాన్యాన్ని బియ్యంగా మార్చి నువ్వులతో పరమాన్నం చేసి కుటుంబసభ్యులతో కలిసి అన్నదాతలు ఆరగిస్తారు. వ్యవసాయ భూమిని సారవంతం చేసినందుకు కృతజ్ఞతగా వర్షాధిపతి ఇంద్రుడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. మకర సంక్రాంతి రోజు సూర్యభగవానుడిని, గంగానదిని అన్నదాతలు పూజిస్తారు. పంటలు పండేందుకు సూర్యుడు, నీరు ఎంతో ముఖ్యం. కాబట్టి వారికి ఆ రోజు పంటలు సమర్పించి పూజిస్తారు. పవిత్రమైన నదిలో స్నానం చేస్తారు. రైతులు తమకు చేతనైనంతా సహాయాన్ని ఇతరులకు చేస్తారు. తమ చేలలో పని చేసిన కూలీలకు సంక్రాంతి నాడు ధాన్యం దానం చేస్తారు. అలాగే పేదలు వంటి వారికి శక్తికి మించని దానధర్మాలు చేస్తారు. హరిదాసులు, గంగిరెద్దుల వారికి అండగా నిలుస్తారు. బసవన్నలకు సైతం తమకు తోచినంత సహాయం అందిస్తారు. మరోవైపు మహిళలు అందమైన ముగ్గులు వేసి అందులో గొబ్బెమ్మలు పెడతారు. అక్కడే పలు రకాల ధాన్యం గింజలు చల్లుతారు. తమతోపాటు పక్షులూ ఆ రోజు సంతోషంగా ఉండాలని వాటికి ఆహారంగా ముగ్గులో ధాన్యం చల్లుతారు. అలాగే అరిసెలు, గారెలు వంటి పిండి వంటలు చేసుకుని తింటారు.

## భక్తజన సంద్రం

స్నానఘట్టాలు హోరెత్తుతున్నాయి. తొలిరోజు 1.5 కోట్ల మంది భక్తులు పవిత్ర స్నానాలు చేసినట్టు అంచనా. ఈ మహా కుంభమేళాకు దాదాపు 40 కోట్లమంది భక్తులు తరలివస్తారని అంచనా. అంటే.. రష్యా, అమెరికా వంటి అగ్రదేశాల జనాభా కంటే కూడా అధికంగానే ఈ కార్యక్రమంలో పాలుపంచుకోనున్నారు. నాలుగు వేల హెక్టార్లలో 'మహా కుంభమేళ' నగరాన్నే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఇది ప్రపంచంలోనే అతి విస్తారమైన తాత్కాలిక నగరం. ఇక్కడ ఏ సమయంలోనైనా యాభై లక్షలమంది నుంచి కోటిమంది ఉండవచ్చు. ఈ నిర్మాణాల కోసం, ఇతరత్రా సౌకర్యాల కల్పన కోసం ఆ రాష్ట్ర ప్రభుత్వం రూ.7వేల కోట్లు ఖర్చుచేసింది. భక్తులపై ఇంత వ్యయం చేస్తున్న సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి...వారివల్ల కనిష్ఠంగా రూ. రెండు లక్షల కోట్ల మేర ఆర్థిక వృద్ధి సమకూరనున్నదని అంచనా. 40 కోట్లమంది భక్తులు సగటున ఐదు వేలు చొప్పున ఖర్చుచేస్తే సమకూరే ఆర్థిక ప్రయోజనం ఇదీ. అదనంగా ఆహార పదార్థాలు, పానీయాల విక్రయాలద్వారా మరో రూ.20 వేల కోట్ల ఆదాయం ఖజానాకు చేరుతుందని అఖిల భారత వర్తక సమాఖ్య (సీఏఐటీ) అంచనా వేసింది. యూపీ కనీసమాత్ర, వాస్తవ జీడీపీలో ఒక శాతం పెరుగుదలకు ఈ వృద్ధి దోహదపడుతుంది. దీనిపై యోగి ఆదిత్యనాథ్ స్పందిస్తూ.. 2019లో జరిపిన అర్ధ కుంభమేళాలో 24 కోట్లమంది భక్తులు పాల్గొనగా, రాష్ట్ర ఖజానాకు రూ. 1.2 లక్షల కోట్ల ఆదాయం సమకూరిందని తెలిపారు. ఇలా చూస్తే.. ఈసారి రూ. రెండు లక్షల కోట్లు తేలిగ్గా సమకూరతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**విదేశీ భక్తుల హడావుడి :** దాదాపు 13 అఖాడాలకు చెందిన వేలాది మంది సాధుసంతులు మహాకుంభమేళాలో పాలుపంచుకుంటున్నారు. విదేశాల నుంచి కూడా భక్తులు తరలివస్తున్నారు. పవిత్ర స్నానాలు ఆచరించడానికి త్రివేణి సంగమ తీరానికి అతి భారీ ఎత్తున చేరుకుంటున్న భక్తులు.. స్నానఘట్టాల వద్ద జరిగిన ఏర్పాట్ల పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సంగమ తీరంలోని నందీద్వారం వద్ద నెలకొల్పిన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ల కటౌట్ల వద్ద సెల్ఫీలు తీసుకోవడానికి భక్తులు ఆసక్తి చూపుతున్నారు.

**'విగ్రహం' చుట్టూ వివాదం :** మహా కుంభమేళా జరుగుతున్న ప్రాంతంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ అధినేత ములాయం సింగ్ యాదవ్ విగ్రహం ఏర్పాటు వివాదానికి దారితీస్తోంది. విగ్రహం ఉన్నచోట శిబిరం ఏర్పాటుచేసి సమాజ్‌వాదీ పార్టీ కార్యకర్తలు ఆహారం, వసతిని భక్తులకు కల్పిస్తున్నారు. అయితే, తన పాలనాకాలంలో హిందూ, సనాతన వ్యతిరేక వైఖరిని ప్రదర్శించిన ములాయం విగ్రహం ఇక్కడ పెట్టడం ఏమిటంటూ కొందరు భక్తులు, హిందూ సంస్థల ప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ముస్లిములకు అనుకూలంగా, ఆయోధ్య ఆలయ ఉద్యమానికి వ్యతిరేకంగా నాడు ములాయం నిలిచారని అఖిల భారతీయ అఖాడా పరిషత్ మహంత్ రవీంద్ర పూరీ తెలిపారు. కోట్లాదిమంది హిందూ భక్తులు భక్తిశ్రద్ధలతో స్నానాలు ఆచరించే స్థలంలో అలాంటి నేత విగ్రహం పెట్టడం సరైన చర్య కాదన్నారు. రాష్ట్రానికి సీఎంగా పనిచేసిన ములాయం పట్ల తమకు రాజకీయంగా ఏ వ్యతిరేకతా లేదన్నారు

## గుప్పిట్లో దేశం

శ్రీకారం చుడుతూ సీలాంపూర్ ప్రాంతంలో జరిగిన 'జై బాపు, జై భీం, జై సంవిధాన్' ర్యాలీలో పాల్గొన్నారు. రాజ్యాంగాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్ ధ్వంసం చేస్తున్నాయని, విద్వేష వ్యాప్తి చేస్తున్నాయని రాహుల్ విమర్శించారు. రాజ్యాంగ పరిరక్షణకు కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకూ 4,000 కిలోమీటర్లు తాను ప్రయాణించానని చెప్పారు. "డాక్టర్ అంబేడ్కర్ రాజ్యాంగంపై మోదీ, బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రతిరోజూ దాడి చేస్తూనే ఉన్నారు. దేశంలోని విద్వేశాన్ని జయించగలిగేది ఒక్క ప్రేమ మాత్రమే. తామేదైనా చేయగలమనే బిలియనీర్ల ఇండియా మాకు అవసరం లేదు. అంబానీ, అదానీ వంటి వారు దేశాన్ని కొనేసి, అన్ని వ్యాపారాలను తమ అధీనంలోకి తెచ్చుకున్నారు" అని రాహుల్ విమర్శించారు.

కేజ్రీవాల్ చేసిందేమిటి?

ఢిల్లీని పారిస్‌గా మారుస్తామని, అవినీతిని నిర్మూలిస్తామని కేజ్రీవాల్ ప్రచారం చేశారనీ, కానీ కాలుష్యం పెరిగిందని, ద్రవ్యోల్బణం తారాస్థాయిలో ఉందని రాహుల్ అన్నారు. వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్, కులగణనను కేజ్రీవాల్ కోరుకుంటున్నారా అని ప్రజలు ఆయనను ప్రశ్నించాలని సూచించారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే గతంలో ఢిల్లీని ఏవిధంగా అభివృద్ధి చేశామో ఆ విధంగా చేసి చూపిస్తామని, ఆ పని కేజ్రీవాల్ కానీ, బీజేపీ కానీ చేయలేదని రాహుల్ స్పష్టం చేశారు. జాతీయ స్థాయిలో 'ఇండియా'కూటమి భాగస్వాములుగా ఉన్న కాంగ్రెస్, ఆప్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 5న జరుగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడతాయి.

## కో అంటే కోట్లు

వినోదాల మధ్య వీక్షకులు కేరింతలు కొట్టారు. బరుల్లో పందెం కోళ్లు కాళ్లు దువ్వాయి. భారీ టెంట్లు, షామియానాలు, మైక్‌లు, ఎల్ఈడీ స్క్రీన్లు, రన్నింగ్ కామెంటరీలు, పసందైన భోజనాలు పందెం రాయుళ్లను ఆకట్టుకున్నాయి. కోనసీమ జిల్లాలో 430 బరుల్లో పందేలు సాగాయి. కోడి పందేలు ఐ.పోలవరం మండలం మురమళ్లలో ఏకంగా రూ.5 కోట్లు దాటినట్టు తెలిసింది. కాకినాడ జిల్లాలో 410, తూర్పుగోదావరి జిల్లాలో 300 బరులు ఏర్పాటు చేశారు. రంపచోడవరం ఏజెన్సీలో సైతం పెద్దసంఖ్యలో కోడి పందాలు, గుండాటలు జరిగాయి. బరుల వద్దే మద్యం అమ్మకాల జోరు కొనసాగింది.

**పోలీసుల మాట ఇదీ!**

రాష్ట్రంలో కోడి పందేలు, రూ.లక్షల్లో పేకాట నిర్వహిస్తున్న విషయంపై పోలీసులకు సమాచారం అందినా మౌనం పాటించారు. దీనిని బట్టి వారిపై రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయన్న విషయం స్పష్టమైందని పలువురు వ్యాఖ్యానించారు. అయితే.. గోదావరి జిల్లాల్లో 350 మంది పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకున్నట్టు పోలీసు వర్గాలు చెప్పాయి. 18 ప్రాంతాల్లో కోడి పందేల బరులు ధ్వంసం చేసినట్లు ఏలూరు రేంజ్ పోలీసులు చెబుతున్నారు. సోమవారం నాటికి 1800 కోడి కత్తులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట ప్రాంతాల్లో డ్రోన్లతో పర్యవేక్షించి కోళ్ల పందేల వేదికలు ధ్వంసం చేసినట్లు ఏలూరు రేంజ్‌కు చెందిన ఒక పోలీసు అధికారి తెలిపారు.

**పందేలు-పదనిసలు!**

తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన సతీశ్ తొమ్మిది పందేల్లో పాల్గొని ఆరు గెలిచి, బుల్లెట్‌ను సొంతం చేసుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ద్విచక్ర వాహనాలు, పసిడి నాణేల ఆఫర్లు పందెం రాయుళ్లను ఆకట్టుకున్నాయి. యలమంచిలి, వీరవాసరం మండలం నవుడూరులో విందు భోజనాలు ఏర్పాటు చేశారు. కాకినాడలోని కరప మండలంలో రూ.36 లక్షలతో బరి గెలుచుకున్న ఓ నిర్వాహకుడు తొలిరోజు రూ.10 కోట్లకుపైగా పందేలు నిర్వహించారు. కాకినాడరూరల్, కరప మండలాల్లో రూ.25 కోట్ల వరకు కోడిపందేలు, గుండాట వ్యాపారం జరిగింది. బరుల వద్ద ఫైనాన్స్ వ్యాపారులు భారీగా మోహరించారు. తక్షణం అప్పులు ఇచ్చేందుకు వీలుగా నోట్ల కట్టలతో సిద్ధమయ్యారు. పిఠాపురం నియోజకవర్గంలో 60 చోట్ల పందేలు జరిగాయి. టీడీపీ, జనసేన నేతలు పోటాపోటీగా బరులు నిర్వహించారు. ఏలూరు జిల్లాలో కోడి పందేల్లో పాల్గొన్న వారికి బిర్యానీ ఇచ్చేందుకు పాస్‌లు జారీ చేశారు. కోడి పందేలను తిలకించేందుకు వచ్చిన మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కృష్ణా జిల్లా గన్నవరం పరిధిలో ప్రజా ప్రతినిధుల ఫొటోలతోపాటు కోళ్లను వాటి యజమానులు ముద్దాడే ఫోటోలతో 'మా సంక్రాంతి చాంపియన్' అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కృష్ణాజిల్లాలో క్యాసినోను రహస్యంగా నిర్వహించారు. క్యాసినో కింగ్‌గా పేరున్న చీకోటి ప్రవీణ్ అనుచరులు ఈ శిబిరాలను నిర్వహించినట్టు సమాచారం. ఫ్లడ్ లైట్ల వెలుగులో రేయింబవళ్లు జరిగే పందేలను ప్రత్యేక డ్రోన్లు, అత్యాధునిక సీసీ కెమెరాలతో పర్యవేక్షిస్తున్నారు. అతిథులు, బెట్టింగ్ రాయుళ్లు, కోళ్లు తెచ్చిన వారికి స్థాయిని బట్టి అతిథి మర్యాదల్లో కొత్త కొత్త రుచులను పరిచయం చేస్తున్నారు.

**పులివెందులలో తొలిసారి :** కడప జిల్లా పులివెందులలో తొలిసారి కోడిపందేల జోరు కనిపించింది. పందేల్లో తొలి రోజే రూ.2 కోట్లు దాటినట్లు సమాచారం. పలువురు టీడీపీ నాయకులు వీటి నిర్వహణకు మక్కువ చూపారు. మొత్తంగా పులివెందులలో ఎనిమిది చోట్ల భారీగా కోడిపందేలు నిర్వహించారు. పార్టీలకతీతంగా వీటిలో పాల్గొనడం మరో విశేషం. లింగాల మండలం దొండ్లవాగులో రూ.40 లక్షల నుంచి రూ.50 లక్షల మేర పందేలు జరిగినట్లు తెలిసింది. పులివెందుల టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి బరుల వద్దకు వెళ్లి పరిశీలించినట్లు తెలిసింది. ప్రకాశం జిల్లావ్యాప్తంగా పలుచోట్ల కోడి పందేలు హుషారుగా సాగాయి. కలెక్టర్, ఎస్పీ హెచ్చరికలు చేసినప్పటికీ ఎవరి పని వారిదే అన్నట్లుగా నిర్వాహకులు వ్యవహరించారు. సంతనూతలపాడు చిన్న చెరువులో భారీ బరి ఏర్పాటు చేసి 200 కోళ్లతో పందేలు వేశారు. ఇక్కడ పై పందేలే రూ.లక్షలో జరిగినట్లు తెలిసింది. ఏలూరు జిల్లాలో కోడి పందేలు ధూమ్‌ధామ్‌గా ప్రారంభమయ్యాయి. 7 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన బరుల్లో రూ.లక్షలు చేతులు మారాయి. పేకాట జోరుగా సాగింది. గుండాటకు జనం ఎగబడ్డారు. ఒక్కొక్క పందెం రూ.ఐదు వేల నుంచి రూ.మూడున్నర లక్షల వరకు సాగింది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో కోడిపందేలు విచ్చలవిడిగా సాగాయి. ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో గ్రామీణ ప్రాంతాలతోపాటు విజయవాడ నగరంలోను బరులు ఏర్పాటు చేశారు. పటమటలంక, కబేళా ప్రాంతాల్లో ఈ ఏడాది తొలిసారి బరులు ఏర్పాటు కావడం గమనార్హం. జక్కంపూడిలోని పాములకాల్వ వద్ద టీడీపీ నాయకుడు ఏర్పాటు చేసిన బరిని ఎంపీ కేశినేని చిన్ని ప్రారంభించారు. కృష్ణా జిల్లాలో అతిపెద్ద బరిగా ఉన్న అంపాపురంలో రూ.10 కోట్లకు పైబడి పందేలు సాగాయి. ఇక్కడ పందేలను బట్టి బరులు ఏర్పాటు చేశారు. రూ.10 లక్షలు ఆ పైబడిన పందేల కోసం రెండు పెద్దబరులను ఏర్పాటు చేశారు. తర్వాత రూ. లక్ష నుంచి రూ.5 లక్షల పందేల కోసం ఐదు చిన్నబరులను ఏర్పాటు చేశారు. బాపట్ల జిల్లాలో సోమవారం ఒక్క రోజే కోడి పందేలు, పేకాట రూపంలో రూ.5 కోట్ల వరకు చేతులు మారినట్లు అంచనా. చెరుకుపల్లి మండల పరిధిలోని తూర్పుపాలెం బరిలో కోడి పందేలను రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ వీక్షించారు. తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో పందెం రాయుళ్లు తూర్పుపాలెం బరి వద్దకు వచ్చారు. బాపట్ల బరుల్లో ప్రవేశం కోసం టోకెన్ల జారీ చేపట్టి అనుమతి లేకుండా పేకాట శిబిరాల వద్దకు వెళ్లే అవకాశం లేకుండా చేశారు. పేకాటకు ఒక్కో గేమ్‌కు రూ.5 లక్షల చొప్పున పెట్టి ఆడగా, కోడి పందేల విషయంలో లక్ష నుంచి రూ.ఐదు లక్షల వరకు పందేలు పెట్టారు.

## పోలవరంలో ముందే సంక్రాంతి

ఎలాంటి ఆర్భాటం, హంగామా లేకుం డా నిధులు విడుదల చేయడంతో పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల ఆనందానికి అవధుల్లేకుండా పో యాయి. శుక్రవారం నుంచి తమ బ్యాంకు ఖాతాల్లోకి నష్టపరిహారం సొమ్ము వచ్చి పడుతుండటంతో ఉబ్బితబ్బిబవుతున్నారు. వ్యక్తిగత ఖాతాల్లోకి ఇప్పటి వరకు మొత్తం ఏకంగా రూ.996 కోట్ల మేర జమ కావడంతో గిరిజనులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. సహజంగా ఇంత భారీ మె ్తత్తం పరిహారం గా చెల్లించేటపుడు ప్రభు త్వం పెద్ద కార్యక్రమాన్ని చేపట్టి, పత్రికల్లో ప్రకటనలు ఇస్తుం ది. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆర్భాటాలకు పోలేదు. నిర్వాసితుల బ్యాంకు ఖాతాల్లోకి నిధులు జమ చేసినట్టుగా బ్యాంకులు మెసేజ్‌లు పంపే వరకు విషయం బయటకు తెలియదు. మెసేజ్‌లు చూశాక ఇన్నేళ్లకు తమకు డబ్బులు వచ్చాయంటూ వారు సంబరపడిపోతున్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పరిహారం ఇచ్చిన విషయంపై శనివారం 'ఆంధ్రజ్యోతి'లో 'పరిహారం పండుగ' శీర్షికన కథనం ప్రచురించిన సంగతి తెలిసిందే. ఇది చూసి రాష్ట్ర మంత్రులు ఆశ్చర్యపోయారు. ఇంత మంచి సమాచారాన్ని తమకు ఎందుకు తెలియజేయలేదంటూ ఆర్థిక శాఖపై నిష్ఠూరమాడారు. మంత్రి లోకేశ్ కూడా ఆంధ్రజ్యోతి కథనం చూశాక ఆర్థిక శాఖను ఆరా తీశారు. ఏకంగా రూ.996 కోట్లను సహాయ పునరావాసం కింద లబ్ధిదారులకు చెల్లించామని ఆర్థిక శాఖ వెల్లడించడంతో మంత్రి లోకేశ్ ఒక్కసారిగా ఆశ్చరపోయారని ప్రభు త్వ వర్గాలు చెప్పాయి.. గత ప్రభుత్వ పనితీరుకూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి పాలనాదక్షతకూ ఈ ఒక్క ఉదంతమే ఉదాహరణగా లోకేశ్ పేర్కొన్నారని చెబుతున్నారు. కాగా నిర్వాసితులకు చెల్లింపుల విషయంపై తమకు సమాచారం ఇవ్వకపోవడంపై జల వనరుల శాఖ గుర్రుగా ఉంది. ఆర్థిక శాఖ తీరుపై చంద్రబాబుకు జల వనరుల శాఖ ప్రత్యేక నోట్‌ను తయారు చేసి పంపినట్లు ప్రభుత్వ వర్గాల సమాచారం.

**నాడు చేతులెత్తేసిన జగన్ :** గత ప్రభుత్వంలో పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతంలో వరదల సమయంలో ముఖ్యమంత్రి హోదాలో జగన్ పర్యటించారు. ఆ సమయంలో నష్టపరిహారంపై స్పష్టమైన ప్రకటన చేస్తారని బాధితులు ఆశించారు. కానీ కేంద్రం నిధులు ఇస్తేనే తాను పరిహారం చెల్లిస్తానని, లేదంటే తాను చేసేదేమీ లేదన్నట్లుగా జగన్ వ్యాఖ్యలు చేశారు. దీంతో నిర్వాసితులు నిర్ఘాంతపోయారు. రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి చేపట్టిన పనులకు నిర్మాణ సంస్థలకు రూ.174.53 కోట్లు, భూసేకరణకు రూ.235.53 కోట్లు, సహాయ పునరావాసం కోసం రూ.586.73 కోట్లు... మొత్తంగా రూ.996.50 కోట్లను చెల్లించాల్సి ఉంది. మొత్తంగా రూ.821.97 కోట్లను భూసేకరణ, పునరావాస కార్యక్రమాల కింద నిర్వాసితుల ఖాతాలకు శుక్రవారం నుంచి శనివారం దాకా రెండు రోజుల పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ జమ చేసింది. దీంతో సంక్రాంతికి ముందే నిర్వాసితుల ఇళ్లలో పండుగ వాతావరణ కనిపిస్తోంది. కాగా గత వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ సానుభూతిపరులకు నష్టపరిహారం లెక్కలు తక్కువ చేసి చూపింది. ఈ లెక్కలను సరిచేయాలని అధికారులను మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. కోతకు గురైన మొత్తాలూ నిర్వాసితులకు అందితే గిరిజన కుటుంబాల్లో మరింత సంతోషం వస్తుందని నిమ్మల రామానాయుడు చెబుతున్నారు.

## పేదలు లేకుండా బాబు మంత్రం

దానికి ప్రజల సాయం కావాలని అన్నారు. ఇంతకీ పీ4 అంటే పబ్లిక్ -ప్రైవేటు- పీపుల్- పార్టనర్ షిప్ అని చెబుతున్నారు. అంటే గతంలో మాదిరిగా ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలతో పాటు ప్రజలు కూడా భాగస్వాములు కావడమే పీ 4 మంత్రం అని బాబు చెబుతున్నారు. ఈ పీ4 తో ఆర్థిక అసమానతలు తగ్గించి సమాజంలో ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తామని అంటున్నారు. దేశ విదేశాలలో ఉన్నత రంగంలో ఉన్న వారు సంపన్నులు ప్రజలల్లో చాలా మంది ఉన్నారని వారంతా చేరితే ఒక్కసారిగా భాగస్వామ్యం అవుతే చేతులు కలిపితే కచ్చితంగా పేదరికం పోతుంది అని చంద్రబాబు అంటున్నారు. అంటే ఉన్న వాడు లేని వాడికి తోడు కావాలన్న మాట. అలా పేదలకు అండగా ఉంటే వారు కూడా ఆర్థిక ప్రమాణాలు పెంచుకుంటారని సంపన్నులు అవుతారు అని బాబు మార్క్ పీ4 ఉద్దేశ్యంగా చెబుతున్నారు. మరి పీ4 స్కీం సక్సెస్ అవుతుందా అన్నదే చూడాల్సి ఉంది. పబ్లిక్ తో ప్రైవేట్ పార్టనర్ షిప్ కలవాలన్నా కూడా వారు ఊరకే ఏమీ చేయరు. వారు ఏదో ఫలితం కోరుకుంటారు. అపుడే ప్రాజెక్ట్ ని టేకప్ చేస్తారు మరి ప్రజల వద్ద డబ్బులు ఉండవచ్చు కానీ ఇలా పీ4లో చేరి సాటి పేదలను బయటకు తీయడానికి ఎంతమంది సిద్ధమవుతారు అన్నదే చర్చ. సంక్రాంతి వేళ బాబు ఇచ్చిన ఈ పిలుపు ఎంతమంది మది తలుపుని తడుతుంది అన్నది కూడా చూడాల్సి ఉంది. అయితే బాబు ఆలోచన కాబట్టి అది ఏదో నాటికి ఏదో స్థాయికి సక్సెస్ అవుతుందని అనే వారు అలా నమ్మే వారు ఉన్నారు. బాబు మాటల మీద చాలా మందికి నమ్మకం ఉంది కాబట్టి కచ్చితంగా పీ4 అన్నది బాబు చేతిలో మంత్రదండమే అవుతుంది అని అంటున్నారు.

## కిషన్‌రెడ్డి ఇంట సంక్రాంతి

సోమవారం సాయంత్రం తమ నివాసానికి వచ్చిన మోదీకి చిరంజీవితో కలిసి కిషన్‌రెడ్డి దంపతులు స్వాగతం పలికారు. లోపలికి అడుగుపెట్టిన మోదీ, తొలుత చిరంజీవితో కరచాలనం చేశారు. వేడుకల్లో భాగంగా భోగిమంటలు, గంగిరెద్దుల విన్యాసాలు, వేదికపైన జ్యోతి ప్రకాశనం, సాంస్కృతిక కార్యక్రమాల వీక్షణ.. ఇలా ప్రతిదశలోనూ చిరంజీవిని మోదీ తనవెంట తిప్పుకొన్నారు. సంబురాల్లో భాగంగా మోదీ, మంత్రోచ్చారణల మధ్య భోగి మంటలను వెలిగించారు. గంగిరెద్దులకు అరటిపండ్లు తినిపించి, నూతన వస్త్రాలు కప్పారు. అనంతరం వేదికపైకి చేరుకున్న మోదీ, జ్యోతి వెలిగించి లాంఛనంగా సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. ప్రధానితో పాటు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, చిరంజీవి, కిషన్‌రెడ్డి, డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు వేదికపైకి చేరుకుని జ్యోతి ప్రకాశన కార్యక్రమంలో పాల్గొన్నారు.

**కిషన్‌రెడ్డి ఇంట్లో అద్భుత కార్యక్రమం: మోదీ**

"దేశమంతటా ప్రజలు సంక్రాంతిని, పొంగల్‌ను ఎంతో ఉత్సాహంగా జరుపుకొంటారు. ఇది మన సంస్కృతి, వ్యవసాయ సంప్రదాయాల్లో అంతర్భాగమైన వేడుక" అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ప్రజలకు మంచి ఆరోగ్యం, ఆనందమయ జీవనం లభించాలని, రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని ఆయన ఎక్స్ వేదికగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా తన మంత్రివర్గ సహచరుడు కిషన్‌రెడ్డి ఇంట్లో అద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించినట్లు మోదీ తెలిపారు.

## జగన్ తగ్గడం సరే !

నాయకుల తిరోగమనం.. పార్టీ పతనావస్థకు చేరుకుంటోందన్న సంకేతాల నేపథ్యంలో జగన్ తనను తాను తగ్గించుకుంటూ వచ్చారు.

ఈ క్రమంలోనే గత నాలుగు రోజులుగా ఆయన పార్టీ నాయకులకు "నేను మారాను. మిమ్మల్ని కూడా పట్టించుకుంటాను. మీ మాటే వింటాను" అంటూ.. మొర పెట్టుకుంటున్నారు. ప్రజల మధ్యకు వెళ్లాలని వారి సమస్యలు వినాలని.. వారితో మమేకం కావాలని కూడా చెబుతున్నారు. ప్రతి ఒక్కరూ పార్టీ కోసం పని చేయాలని అంటున్నారు. వాస్తవానికి ఎన్నికలకు ముందు వరకు తనంతటి వాడు రాజకీయాల్లో ఉన్నా డంటే.. అది తానేనని చెప్పుకొచ్చారు జగన్. తను ఎంచుకున్నవారికి మాత్రమే టికెట్లు ఇచ్చారు. కాదన్న వారిని బయటకు పంపేశారు. తన మన అన్న తేడా కూడా చూడలేదు. దీంతో సీనియర్ల నుంచి దిగ్గజ నాయకుల వరకు చాలా మంది ఉసూరు మంటూ బయటకు వచ్చారు. ఇక, గెలుపు గుర్రం ఎక్కడం మాట అటుంచి గత ఎన్నికల్లో వైసీపీకి చావు దెబ్బ తగిలింది. ఫలితంగా 11 స్థానాలకే పరిమితమయ్యారు. ఈ ప్రభావం తర్వాత కూడా.. జగన్ పునరాలోచన చేయలేక పోయారు. తనకు తానే కట్టుకున్న బంగారు పంజరంలో ఉండిపోయారు. అయితే.. కాలం చాలా బలమైంది. సీనియర్ల నుంచి అనేక మంది నాయకులు పార్టీని వదిలేస్తున్నారు. కడప జిల్లాలో కార్పొరేషన్ రేపో మాపో కుదేలయ్యే పరిస్థితి వచ్చేసింది. దీంతో తనను తాను తెలుసుకున్న జగన్.. పార్టీ నాయకులను కార్యకర్తలను తరచుగా బతిమాలే పరిస్థితి వచ్చింది. ఉండండి.. ఇది మన పార్టీ అని తన నోటి వెంట అంటున్నారంటే.. మానసికంగా జగన్ చాలా దిగివచ్చినట్టే. అయితే.. ఇప్పటి వరకు పార్టీలో అవమానాలు ఎదుర్కొన్నారని చెబుతున్న కొందరు నాయకులు ఏమేరకు దిగి వస్తారనేది ప్రశ్న. వారు కలిసి జగన్‌తో అడుగులు వేస్తారా? లేక.. తమ దారి తాము చూసుకుంటారా? అనేది చూడాలి.

## ఇదీ.. మా సత్తా

ఐదేళ్లలో చేయలేక పోయిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కొన్ని మైలురాళ్లు సాధించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. అనేక రూపాల్లో కేంద్రం నుంచి నిధులు తెచ్చుకున్నామన్నారు. అదేవి ధంగా గ్రాంట్లు కూడా సాధించినట్టు పేర్కొన్నారు. ప్రజలకు మంచి చేయాలన్న తలంపు ఉండబట్టే కాలంతో సంబంధం లేకుండా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని చెప్పుకొచ్చారు. కేవలం ఆరు మాసాల కాలంలోనే అనేక రూపాల్లో పనులు పూర్తి చేశామని వివరించారు.

పవన్ చెప్పిది ఇదీ..

ఏపీ పంచాయతీ రాజ్ శాఖ కింద వైసీపీ ఐదేళ్ల పాలనలో 1800 కిలో మీటర్ల మేర సీసీ రోడ్లు నిర్మించింది.

మేం(ఎన్డీయే) అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే 3,750 కిలోమీటర్ల సీసీ రోడ్లు వేశాం.

వైసీపీ ఐదేళ్ల పాలనలో మినీ గోకులాలు కేవలం 268 ఏర్పాటు చేసింది.

మా ఆరు నెలల పాలనలోనే 22,500 మినీ గోకులాలను నిర్మించాం.

పీవీటీజీ ఆవాసాల కోసం వైసీపీ రూ.91 కోట్లు ఖర్చు చేసింది.

ఎన్డీయే హయాం ఆరు నెలల్లోనే రూ.750 కోట్లు ఖర్చు చేసింది.





# పల్లెల్లో సంక్రాంతి పండుగ కళ..!

## ఘనంగా సంక్రాంతి సంబరాలు

**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** మండల పరిధిలోని చుట్టుపక్కల గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్నింటే విధంగా ప్రజలు ఘనంగా పండుగలు ఆచరించారు. పట్టణ మరి యు సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులతో ఉద్యాన వనాలు, పర్యాటక కేంద్రాలు మండల కేంద్రమైన కోరంగి పర్యాట క కేంద్రంలో పర్యాటకులతో పండుగలలో కిక్కిరిసాయి. మండ లంలోని దేవాలయాలను భక్తులు అధిక సంఖ్యలోభోగి పండుగ కావడంతో దేవాలయాల దర్శనం అధిక సంఖ్యలో భక్తులు చేరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జూద క్రీడలు నిర్వహించ కూడదని ప్రభుత్వం వారు ముందస్తు సమాచారం ప్రజలకు ఇవ్వడంతో సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు వాలీబాల్ పోటీలు, నిర్వహించి స్థానిక నాయకులు సాంప్రదాయ సంక్రాంతి జరుపుకు నేలా ప్రోత్సహించారు. నేపథ్యంలో మండలంలోని పలు ప్రాంతాల లో తాళ్లరేవు చెరువుగట్టు పరిసర ప్రాంతాలలో వాలీబాల్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు నిర్వాహకులు అందించారు. అధిక సంఖ్యలో క్రీడలను వీక్షించడానికి యువత ఆసక్తి కనబరిచారు.

## మండపం గ్రామంలో కంచు దీపాలంకరణ చెట్టు ఊరేగింపు





**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నెల గంట పెట్టిన దగ్గర నుంచి గ్రామాల్లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రతి ఇంటి వద్ద హడావిడి ప్రారంభమవుతుంది. సంక్రాంతి నేపథ్యంలో నెల రోజులూ గృహాలను పరిశుభ్రంగా ఉంచడానికి ఇంటి ముంగిట్లో రోజుకో రకమైన రంగు రంగుల ముగ్గులు వేసి మధ్యలో గొబ్బెమ్మలను ఉంచుతారు. హరిదాసులు హరిలో రంగ హరి అంటూ తెల్లవారు జాము నుండే గ్రామాల్లో కూడా తిరుగుతూ ఉంటారు. గ్రామాలలో మహిళలు నెలగంట పెట్టిన దగ్గర నుంచి కత్తిపూడి, శంఖవరం, మండపం గ్రామాల్లోగ్రామ సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. శంఖవరం మండలం మండపం గ్రామంలో 40 సంవత్సరాలుగా రామాలయం గదికే పరిమితమైన భజన దీపాలంకరణ చెట్టును తాజాగా బయటకు తీసారు. వారం రోజులుగా గురు భక్త బృందం మహిళలు ఆధ్వర్యంలో దీపాలంకరణ చెట్టును సిద్ధం చేసి తెల్లవారుజాము నుండే హరే రామ, హరే కృష్ణ అంటూ దైవ నామ స్మరణతో గ్రామ ప్రధాన వీధుల గుండా భక్తి గీతాలను ఆలపిస్తూ దేవతా మూర్తులను ఊరేగిస్తూ ఉన్నారు. అదేవిధంగా శ్రీ ఉమా రామలింగేశ్వర భజన బృందం శ్రీ వెంకటేశ్వర భజన బృందం వేరువేరుగా గ్రామాలలో దేవతా మూర్తులను పల్లకిలో ఊరేగిస్తున్నారు. మండల వ్యాప్త గ్రామాల్లో ప్రధానమైన వీధుల్లో భోగి మంటలు వేసి ఆవు పేడ పిడకలను భోగి మంటలోవేసి విభూదిని నుదుటున దిద్దుకుని భక్తిని చాటుకున్నారు. గ్రామాల్లో డూడూ బసవన్నలతో అయ్యవారికి దండం పెట్టు అమ్మవారికి దండం పెట్టు అంటూ విన్యాసాలు నిర్వహిస్తున్నారు. పవిత్రమైన ధనుర్మాసంలో చలిని సైతం లెక్కచేయకుండా నెల రోజుల పాటు మండపం గ్రామంలో నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించిన శ్రీ గురుభక్త మహిళ బృందం సభ్యులను గ్రామస్తులు అభినందించారు. మండపం గ్రామంలో గల శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ పురోహితుల సీతారామ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదేవిధంగా ప్రతి సంవత్సరం గ్రామంలో హిందూ సమాజాన్ని జాగృతం చేసి మేలుకొలుపు కార్యక్రమాలు నిర్వహించాలని ప్రజలు గురుభక్త మహిళ సమాజాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పురుష, మహిళ భక్తులు పాల్గొన్నారు.

## పెండింగ్ బకాయిల రిలీజ్‌తో
# ఉద్యోగుల ఇళ్లల్లో తీపికబురు

### ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్.. ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్రాంతి పండగ సమయంలో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయం నిజంగా ఉద్యోగులు, కాంట్రాక్టర్ల ఇళ్లల్లో మంచి తీపి కబురని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. పెండింగ్ బకాయి బిల్లలను రిలీజ్ చేసిన నేపథ్యంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవివరప్రసాద్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పలు పెండింగ్ బకాయిలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రిలీజ్ చేసి రాష్ట్రంలో ముందుగానే సంక్రాంతి పండుగ తీసుకువచ్చారన్నారు. జిపిఎఫ్ కు రూ. 519 కోట్లు, సీపీఎస్ రూ. 300 కోట్లు, టీడీఎస్ కు రూ. 265 కోట్లు, ఫీజు రియంబర్స్ మెంట్ కోసం రూ. 788 కోట్లు, 26 వేల మంది కాంట్రాక్టర్లకు రూ. 506 కోట్లు, 651 కంపెనీలకు 90 కోట్ల రాయితీ మంజూరు చేయడం అభినందనీయమన్నారు. అలాగే విద్యుత్ శాఖకు రూ. 500 కోట్లు, ఆరోగ్య శ్రీకి రూ. 400 కోట్లు, రైతు కౌలు బకాయిలు రూ. 241 కోట్లు కూటమి ప్రభుత్వం రిలీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అందరి సంక్షేమం కోరుకునేదే తమ ప్రభుత్వమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఈ సందర్భంగా అన్నారు. కాగా ప్రభుత్వ హయాంలో జగన్ ఉద్యోగస్తులను, ప్రజలను ఏనాడు పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తెలుగు యువత సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## ఎపి వ్యకాసం క్యాలెండర్ ఆవిష్కరణ

**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ముద్రించిన ఉద్యమ క్యాలెండర్‌ను ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు సోమవారం అమలాపురంలో ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎపి వ్యవసాయ కార్మిక సంఘం 2011 నుంచి ముద్రిస్తున్న క్యాలెండర్‌కు ప్రజా ఉద్యమాలకు మద్దతుగా ప్రకటనలు ఇచ్చి సహకరిస్తున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం నిరంతరం పేదలు దళితులు బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తున్నట్టు ఆయన కొనియాడారు. ఇదే ఒరవడిని కొనసాగించాలని, ప్రజల సమస్యలపై పోరాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారెం వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు తాడి శ్రీరామ్మూర్తి, పొలమూరు శ్రీను, భీమాల శ్రీను, కె.సత్తిబాబు పాల్గొన్నారు.

# కత్తులు దూసిన కోళ్లు

**కాకినాడ, విశ్వం న్యూస్** న్యాయస్థానాల ఆదేశాలు భేఖాతరు అయ్యాయి. భోగి రోజు ఉదయం నుంచే పందెం కోళ్లు కత్తులు దూశాయి. బరుల వద్ద ఫ్లడ్ లైట్స్, ఎల్ఇడి స్క్రీన్స్ ఏర్పాటు చేశారు. బందోబస్తు కోసం ప్రత్యేకంగా ప్రయివేటు సెక్యూరిటీ సిబ్బందిని నియమించారు. జిల్లాలోని ప్రతీ గ్రామంలోనూ సోమవారం కోడి పందేల యథేచ్ఛగా జరిగాయి. బరుల నిర్వహణలో టిడిపి, జనసేన నాయకులు పోటీలు పడ్డారు. పిఠాపురం డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఇలాకాలో సంక్రాంతి పండుగ నేపథ్యంలో కోడి పందేలు యథేచ్ఛగా కూటమి పార్టీల నేతల కనుసన్నల్లో జోరుగా ప్రారంభం అయ్యాయి. పిఠాపురం పట్టణ, మండలంలో కోడి పందేలు యథేచ్ఛగా జరిగాయి. బరుల చుట్టూ ఫెన్సింగ్, ఫ్లడ్ లైట్స్, ఎల్ఇడి స్క్రీన్స్ ఏర్పాటు చేశారు. స్థానిక వైఎస్ఆర్ గార్డెన్స్‌లో జనసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ఏర్పాటు చేసిన బరిలో నిర్వహించిన కోడి పందేలను ఎంపి తంగెళ్ల ఉదరుశ్రీనివాస్ వీక్షించారు. టిడిపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బరిని మాజీ ఎంఎల్ఎ ఎస్‌విఎస్ఎస్.వర్మ ప్రారంభించారు. కోడి పందేలతోపాటు, గుండాట బోర్డులను ఏర్పాటు చేశారు. పందేలను తిలకించేందుకు పిల్లలతోపాటు, తల్లులు బరుల వద్దకు రావడం విశేషం. ఎఫ్‌కె పాలెం గ్రామంలో బరి వద్ద టిడిపి, జనసేన కార్యకర్తలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. వైఎస్ఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటుచేసిన బ రి



విషయంలో టిడిపి, జనసేన మధ్య వివాదం రేగడంతో ఉద్రిక్త వాతావరణం నెలకుంది. యు.కొత్తపల్లి మండలంలో కొత్తపల్లి, వాకతిప్ప, నాగులపల్లి, కొండవరం తదితర గ్రామాల్లో కోడిపందేలు, గుండాట యథేచ్ఛగా జరిగాయి. వాకతిప్ప గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాల ఎదురుగానే కోడి పందేలు, గుండాట నిర్వహించారు. గత వారం రోజులుగా పందేలు, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసిన అధికార యంత్రాంగం ప్రభుత్వ కార్యాలయాల ఎదురుగా జూద క్రీడలు నిర్వహించినా పట్టించుకోకపోవడం విశేషం. తుని, కోటనందూరు పట్టణంతోపాటు, మండలంలోని ఉప్పరగూడెం, ఎస్.అన్నవరం, తేటగుంట, రాజుపేట ప్రాంతాల్లో ఫ్లడ్ లైట్ల వెలుగులో కోడి పందేలు, గుండాట, పేకాట వంటి జూదాలు యథే చ్ఛగా జరిగాయి. భోగి పండుగ ఒక్కరోజులోనే సుమారు 70 లక్షల పైగా ఆర్థిక లావాదేవీలు జరిగాయి. కోటనందూరు మండలంలోని పలు గ్రామాల్లో కోడిపందాలు నిర్వహించారు. సామర్లకోట మండల పరిధిలో అదినాతన టెక్నాలజీతో కోడిపందేలు నిర్వహించారు. జి.మెడపాడు, అచ్చంపేట, ఉండూరు, వికె.రాయపురం, పనసపాడు, జి.కొత్తూరు, చంద్రపాలెం గ్రామాల్లో భారీ స్థాయిలో బరులు ఏర్పాటు చేసి కోడిపందాలు నిర్వహించారు. జి.మేడపాడులో ఎల్ఇడి స్క్రీన్స్ ఏర్పాటుచేయడంతోపాటు, ఫోన్ పే ద్వారా సొమ్ములు అందజేస్తామని నిర్వహకులు ఫ్లెక్సీని ప్రదర్శించారు. శిబిరాల వద్ద జోరుగా మద్యం విక్రయాలు చేపట్టారు. వికె.రాయపురం బరి వద్ద స్వల్ప వివాదం చోటుచేసుకుంది. ఇక్కడ 11 కెవి లైన్ ద్వారా విద్యుత్‌ను వినియోగించారు. సాయంత్రం 6 తరువాత ఫ్లడ్ లైట్ల వెలుతురులో పందేలు కొనసాగాయి. పెద్దాపురం మండలంలో అన్ని గ్రామాల్లో కోడి పందేలు, గుండాట, పేకాట వంటి జూదాలు యథేచ్ఛగా జరిగాయి. పోలీసులు ఎంతగా హెచ్చరికల జారీ చేసినా ఫలితం లేకుండా పోయింది. రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధుల అండదండలతో జూదాలు సాగాయనే విమర్శలు ఉన్నాయి. రౌతులపూడి మండలంలోని లచ్చిరెడ్డిపాలెం, గంగవరం, పారుపాక, ములగపూడి తదితర గ్రామాల్లో కోడిపందాలు జోరుగా నిర్వహించారు.







### తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబాలు
# సంక్రాంతి సంబరాలు

### డాక్టర్ టీ.కే విశ్వేశ్వరరెడ్డి ... డాక్టర్ కర్రి రామారెడ్డి,శేషగిరి రావును ఘన సత్కారం



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** సంస్కృతి, సంప్రదాయాలకు సంక్రాంతి సంబరాలు ప్రతిబింబాలుగా నిలుస్తాయని రాజమహేంద్రి విద్యాసంస్థల చైర్మన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు టీకే విశ్వేశ్వరరెడ్డి అన్నారు. రాజమహేంద్రి మహిళా జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలల అధ్యర్యంలో సోమవారం స్థానిక మున్సిపల్ కాలనీ మైదానంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పర్వదినం పేరిట గుర్రపు స్వారీ, ఎడ్ల బళ్ళు, గంగిరెద్దుల ప్రదర్శన, హరిదాసుల సంకీర్తన నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ కర్రి రామారెడ్డి భోగి మంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు.విచిత్ర వేష ధారణ,ముగ్గుల పోటీలలో విజేతలకు మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, తెలుగుదేశం పార్టీ నాయకుడు గన్ని కృష్ణ, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు సీపీఐ మధు చేతుల మీదుగా మూడు స్థాయిల్లో నగదు బహుమతుల ను అందజేశారు.ఈ సందర్భంగా విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా క్రమం తప్పకుండా సంక్రాంతి సంబరాలను నిర్వహించడం ద్వారా అంతరించి పోతున్న సంస్కృతి సంప్రదాయాలను పునరుద్ధరించే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. అలాగే ప్రాచీన కళా సంప్రదాయాలను పరిరక్షించేందుకు సంక్రాంతి సంబరాలను ఒక అవకాశం ఎంచుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల 50 వ డిగ్రీ పొందడమే కాకుండా విద్యా రంగంలో మెగా స్టార్ అవార్డు పొందిన డాక్టర్ కర్రి రామారెడ్డి సత్కరించారు. ఇదే క్రమంలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖ ఆడిటర్ శేషగిరి రావును ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మార్టిన్ లూథర్,మోతా శారద, బర్రె కొండబాబు,దొండపాటి సత్యం బాబు,కానుబోయిన సాగర్,జేటీ రామారావు, పట్నాల శ్రీనివాస్, అబ్దుల్లా షరీఫ్,జాలా నటరాజ్,సత్తి బాబు, రామకృష్ణ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్,బోధన, బోధనేతర సిబ్బంది, రాజమహేంద్రి మహిళా కళాశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.





## నామన రాంబాబుకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన వక్కలంక బుల్లియ్య

**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** పి.గన్నవరం నియోజకవర్గ టీడీపీ కో కన్వీనర్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ నామన రాంబాబును మగటపల్లి లోని అయన స్వగృహం వద్ద అంబాజీపేటక మండలం పుల్లేటికురు గ్రామనికి చెందిన ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య ఆధ్వర్యంలో సోమవారం నామన రాంబాబును ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు క్లస్టర్ ముచర్ల సాయి సత్యనారాయణ రాష్ట్ర టి ఎన్ ఎస్ ఎఫ్ కార్యదర్శి నక్కా సునీల్ టీడీపీ సీనియర్ నాయకులు నిమ్మకాయల శేషు గంటి సాయి తదితరులు పాల్గొన్నారు.



## కేదార్లంకలో సంక్రాంతి సంబరాలు

- ఆకర్షించిన రంగవల్లులు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న వేగుళ్ల లీలా కృష్ణ

**మండపేట మండలం, విశ్వం వాయిస్ న్యూస్:** కపిలేశ్వరపురం మండలం కేదార్లంకా గ్రామంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండపేట జనసేన ఇంచార్జ్ వేగుళ్ల లీలా కృష్ణ పాల్గొన్నారు. ముందుగా కూటమి నాయకులు సాంప్రదాయబద్దంగా లీలా కృష్ణను ఆహ్వానం పలికారు. రంగవల్లులను పరిశీలించి విజేతలకు బహుమతులు అందించారు. నియోజవర్గ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## లయన్ మెల్విన్ జోన్స్ 146వ జయంతి పురస్కరించుకొని ఘన నివాళులు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** లయన్స్ ఇంటర్నేషనల్ ఫౌండర్ లయన్ మెల్విన్ జోన్స్ 146 వ జయంతి పురస్కరించుకొని లయన్స్ క్లబ్ అమలాపురం కమ్యూనిటీ హాల్ నందు వారికి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిఎంసిసి లయన్ శేట్ అనిల్ కుమార్ పి ఎమ్ జె ఎఫ్ విచ్చేయగా, జోన్ చైర్ పర్సన్ లయన్ జీవీఎస్ మల్లిబాబు ఎమ్ జె ఎఫ్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ రవణం వేణుగోపాలరావు సెక్రెటరీ ఎం వెంకటేశ్వరరావు చిక్కాల సతీష్ సూదా గణపతి ఎర్రమిల్లి విశ్వేశ్వర రావు నంబూరి శ్రీనివాసరావు గుమ్మల్ల తాతయ్య కాపు, పట్నాల వెంకటరమణ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

## ఎమ్ఎల్ఏ చేతులు మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** నూతన సంవత్సర మరియు సంక్రాంతి సందర్భంగా అమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరింపజేసిన యెంట్రుకోన గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి నాగ వెంకట శ్రీనివాసరావు. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండుగ అమలాపురం నియోజకవర్గం ప్రజలకు ఆరోగ్యం సంతోషం సిరిసంపదలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాననిఈ ఆవిష్కరణ కార్యక్రమం ద్వారా తెలియజేశారు ఈ కార్యక్రమంలో అమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి నాగ వెంకట శ్రీనివాసరావు వర్రే సూరిబాబు వంగా దొరయ్యనాయుడు యూటి గోపాలరావు పెద్దిరాజు వేమలరావు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురంలో బాడీబిల్డింగ్ పోటీల విజేతలు వీరే..




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆదివారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా కోనసీమ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అండ్ హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి జిల్లా బాడీ బిల్డింగ్ పోటీల కార్యక్రమానికి ప్రెసిడెంట్ ఒంటెద్దు వెంకన్నాయుడు అధ్యక్షతన ముఖ్య అతిథులుగా విచ్చేసిన అముడా చైర్మన్ అల్లాడ సోమి నాయుడు (సోంబాబు), పారిశ్రామికవేత్త మెట్రో అధినేత నందెపు వెంకటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర నాయకులు మెట్ల వెంకటరమణ బాబు, గంధం పల్లంరాజు, చిక్కాల గణేష్ బిజెపి జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు జనరల్ సెక్రెటరీ మోకా సుబ్బారావు, జనసేన నాయకులు ఏడిది శ్రీను, ఈ పోటీల ఆర్గనైజర్ అశెట్టి ఆది బాబు , జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎనుముల కృష్ణ పద్మరాజు బహుయుక్తంగా జ్యోతి ప్రజ్వల చేసి బాడీ బిల్డింగ్ పోటీలను ప్రారంభించారు. అనంతరం అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు (సోంబాబు) కి అసోసియేషన్ తరపున ఘనంగా సన్మానించారు. ఈ బాడీ బిల్డింగ్ పోటీలును ఉద్దేశించి అల్లాడ స్వామి నాయుడు మెట్ల రమణబాబు మాట్లాడుతూ క్రీడా పోటీల వలన క్రీడాకారుల్లో నైపుణ్యం పెరగడంతో పాటు, క్రీడా స్ఫూర్తి అలవడుతుందని తద్వారా సమాజానికి మేలు జరుగుతుందని పోటీల్లో పాల్గొనబోయే క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నలుమూలల నుంచి సుమారు 200 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని పది విభాగాల్లో అత్యంత ఉత్కంఠ భరితంగా అర్ధ రాత్రి వరకు జరిగిన పోటీల విజేతల వివరములు సెక్రెటరీ కంకిపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. 55 కేజీల విభాగంలో ఎస్.రమేష్ (అల్లూరి సీతా రామరాజు జిల్లా), 60 కేజీలు ఏ భాగంలో ఎం. దుర్గాప్రసాద్ (కాకినాడ జిల్లా), 65 కేజీలు విభాగంలో ఎస్.దిలీప్ (ఈస్ట్ గోదావరి జిల్లా), 70 కేజీలు విభాగంలో పి. బాలరాజు (కాకినాడ జిల్లా), 75 కేజీలు విభాగంలో పి.శివ గణేష్ (కోనసీమ జిల్లా), 75 కేజీల విభాగంలో జి. హేమంత్ కుమార్ (కాకినాడ జిల్లా), మాస్టర్ విభాగంలో బి.శంకర్ (కాకినాడ జిల్లా), దివ్యాంగ విభాగంలో జి.మోషే( కోనసీమ జిల్లా), 165 బిలో ఫిజిక్ స్పోర్ట్స్ విభాగంలో పి.బాలరాజు (కాకినాడ జిల్లా), 165 యబో ఫిజిక్స్ స్పోర్ట్స్ విభాగంలో సిహెచ్.ఇళ్లయ్యరాజా (కాకినాడ జిల్లా) వరుసుగా ప్రథమ స్ధానాలను గెలుచుకుని చివరలో జరిగిన టైటిల్ పోరులో కాకినాడ జిల్లాకు చెందిన బాడీ బిల్డింగ్ టైటిల్ విన్నర్ గా ఎం. దుర్గాప్రసాద్, బాడీ బిల్డింగ్ టైటిల్ రన్నర్గా జి.హేమంత్‌కుమార్ గెలుసుకున్నారు, ఫిజిక్స్ స్పోర్ట్స్ టైటిల్ విన్నర్గా సిహెచ్. ఇళయ రాజా, ఫిజిక్స్ స్పోర్ట్స్ రన్నర్గా పి.బాలరాజు గెలుచుకున్నారు,, ఈ పోటీలకు జడ్జెస్గా ఎం. పోలయ్య, బి.కృష్ణ, బి. ప్రకాష్, డి.వి రమణ, వై. శీనివాసరావు, ఎం. వి.సముద్రం, వ్యవహరించారు. విజేతలు అందరికీ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎనుముల కృష్ణ పద్మరాజు, పోటీల ఆర్గనైజర్ అశెట్టి ఆదిబాబు, గౌరవ అధ్యక్షులు నగబేరి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు గారపాటి చంద్రశేఖర్, ముత్తబత్తుల వెంకటరమణ బహుమతి ప్రధానోత్సవం చేసినారు.


## నామాల వీర్రాజు సీతారత్నం మెమోరియల్ ఆటల పోటీలు

- గ్రామీణ స్థాయి క్రీడా నైపుణ్య విద్యార్థులను గుర్తించాలి
- రూరల్ ఎస్సై బుచ్చిబాబు



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల పట్ల ఆసక్తి గల విద్యార్థులను గుర్తించి వాళ్లకు తగిన ప్రోత్సా హం అందించాలని మండపేట రూరల్ ఎస్ ఐ బుచ్చిబాబు పేర్కొన్నారు. మండపేట మండలస్థాయి ఆటల పోటీలు గత రెండు రోజుల నుండి నిర్వహించారు. మండలంలో ని ఏడిద గ్రామంలో పారస్ రైస్ మిల్ వద్ద నామాల వీర్రాజు సీతారత్నం మెమోరియల్ ఆటల పోటీల బహుమతి ప్రధానో త్సవం సోమవారం జరిగింది. విజేతలకు మండపేట రూరల్ ఎస్సై బుచ్చిబాబు బహుమతులను అందజేశారు. మండల స్థాయిలో క్రికెట్లో ప్రథమ బహుమతి మండపేట ఎస్ వి ఎస్ ఆర్ గవర్నమెంట్ హైస్కూల్ విద్యార్థులు గెలుపొందారు. వీరికి రూ 13 వేలు క్యాష్ ప్రైస్ అందజేశారు. ద్వితీయ బహుమతి మండపేట అన్నపూర్ణ హై స్కూల్ విద్యార్థులు గెలుపొందారు. వీరికి రూ 6,500 నగదు బహుమతి అందజేశారు.కబాడీ లో ప్రథమ బహుమతి వెలగతోడు జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు రూ 9 వేల రూపాయల నగదు బహుమతి ని పొందారు.ద్వితీయ బహుమతి ఏడిద జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు రూ 4,500 గెలుచుకున్నారు. వాలీబాల్ లో ప్రథమ బహుమతి ద్వారపూడి జడ్పీహెచ్ స్కూల్ విద్యార్థులు రూ 8 వేలు గెలుపొందారు.ద్వితీయ బహుమతిని కేశవరం జడ్పీహెచ్ స్కూల్ నాలుగు వేలు రూపాయలు గెలుచుకున్నారు.చెస్ లో ఏడిద శ్రీ వికాస్,మండపేట అన్నపూర్ణ హై స్కూల్ ప్రథమ ,ద్వితీయ స్థానాలు గెలుచుకున్నారు.వంద మీటర్ల పరుగు పందెంలో వెలగతోడు ప్రథమ,మండపేట ద్వితీయ బహుమతులు పొందారు.షాట్ పుట్ నందు ప్రథమ, ద్వితీయ స్థానం లను ఏడిద క్రీడాకారులు గెలుచుకున్నారు.ముగింపు వేడుకల్లో సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం,వైస్ ఎంపీపీ పసుమర్తి నాగేశ్వరరావు,గ్రామ తెలుగుదేశం అధ్యక్షులు పర్వతిని వీర్రాజు,గొడవర్తి ఎర్రబ్బు మేక జెజిబాబు, గొడవర్తి చిన్న, జనసేన గ్రామ అధ్యక్షులు రామిశెట్టి రాజా, ఆదినారాయణ,ఎస్ఎంసి చైర్మన్ నూతిక రాజేష్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గెడా శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు ముంగర వెంకటరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు సిద్ధాంత పు వీర్రాజు, చేకూరి కృపారావు,మేక సత్యనారాయణ,బొబ్బా రామయ్య చౌదరి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టీడీపీలో పలువురు చేరిక



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాయవరం మండలం పసలపూడి గ్రామానికి చెందిన 52 మంది టీడీపీ గ్రామశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు సమక్షంలో సోమవారం టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో నల్లమిల్లి అనిల్ రెడ్డి, నల్లమిల్లి అయ్యప్ప గౌతమ్ రెడ్డి, నల్లమిల్లి అమ్మిరెడ్డి, కర్రి శ్రీనివాసు, యేలేటి నాగరాజు, చవిలే రాముడు, సైనం వీర్రాజు, ఎడ్ల చిన్న, పచ్చిమాల ముసలయ్య, పచ్చిమాల చిన్ని, బళ్ళ రమణ, దండంగి సూర్యప్రసాద్, దండంగి సత్తిరాజు, చవిలే శేఖర్, చవిలే ప్రసాద్, ఎడ్ల జాను, పచ్చిమాల విజయ్, పచ్చిమాల ప్రవీణ్, ఏలేటి మున్నా, ఏలేటి సునీల్, గంటి శేషారావు, ఈంద్ర రవి, దండంగి సతీష్, దండంగి నాగేశ్వర రావు, పచ్చిమాల బుజ్జిబాబు, గంటి నరేష్, పితాని శివ, దోనేపూడి సతీష్, దోనేపూడి కుమార్, దోనేపూడి రామకృష్ణ, దంగేటి వెంకన్న, యాల్లె వెంకటరమణ, మహిపాల రాజు, డి.సూరిబాబు, దంగేటి వెంకట ప్రసాద్, పితాని అప్పన్న, రాయుడు శివ, రాయుడు రాము, వాసంశెట్టి ప్రకాష్, జుత్తుగ శ్రీను, దంగేటి రాంబాబు, కడలి సత్యనారాయణ, పెంకే వరప్రసాద్, చెల్లూరి శేఖర్, కుందేటి త్రిమూర్తులు, నమ్మి ముత్యం, దోకుబుర్ర సురేష్, వాసంశెట్టి లక్ష్మణ రావు, తాటికుండ శ్రీరామ్, కాట్ర లక్ష్మణరావు (చిన్న), నూలు గణేష్, నక్క సూరిబాబులు ఉన్నారు. వీరందరికీ ఎమ్మెల్యే వేగుళ్ళ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం సుమారు రూ.2 లక్షల రూపాయలతో నిర్మించిన గోకులం షెడ్డును మరియు సంక్రాంతి సంధర్భంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్.పి.టి.సి కర్రి వెంకటకృష్ణారెడ్డి, రామచంద్రాపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు మల్లిడి సూర్రెడ్డి, ప్రధాన కార్యదర్శి అనసూరి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి నల్లమిల్లి వెంకన్నబాబు, నల్లమిల్లి సతీష్ రెడ్డి, కొవ్వూరి వేణుగోపాలరెడ్డి, బుంగ పెద్ద, కొల్లి చంటిబాబు, మల్లిడి అమ్మిరెడ్డి, పడాల సత్యనారాయణరెడ్డి (గంగిబాబు), పోతంశెట్టి సత్యనారాయణరెడ్డి, తదితర్లు పాల్గొన్నారు.

## సీఆర్సీ సంక్రాంతి వేమన జయంతి సంబరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** రావులపాలెంలోని శ్రీ పోతంశెట్టి రామిరెడ్డి పార్కులో కాస్మోపాలిటన్ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి వేమన జయంతి సంబ రాలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. రెడ్డి సుబ్రహ్మణ్యం, ఆకుల రామకృష్ణ, కె.వి.సత్యనారాయరెడ్డి, చిలువూరి సతీష్ రాజు పాల్గొన్న ఈ కార్యక్రమంలో తొలుత సీఆర్సీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం పార్కులోని వేమన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తరువాత అందరికీ ఆహ్లాదాన్ని ఇచ్చే రంగుల రాట్నం, జెంజ్ వీల్, పిల్లలకు వినోదాన్ని పంచే కార్యక్రమాలను సత్యానందరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, కంఠంశెట్టి శ్రీనివాస్, జక్కంపూడి వెంకటస్వామి, కాస సాగర్, సాధనల శ్రీను మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలుగు ప్రజలకు మంత్రి సుభాష్ సంక్రాంతి శుభాకాంక్షలు

- తెలుగు జాతి ప్రజలు ఎక్కడ ఉన్న సంప్రదాయంగా పండగ చేసుకోవాలని పిలుపు
- కుటుంబ సమేతంగా భోగి మంటను వెలిగించిన మంత్రి సుభాష్

**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్:** తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుగుతున్న వేల భోగి పండుగ భోగ భాగ్యాలు అందిస్తూ,రాష్ట్ర ప్రజలందరి జీవితాలలో సుఖ సంతోషాలు వెల్లివిరయాలని కోరుకుంటూ రాష్ట్ర కార్మిక శాఖ



మంత్రి వాసంశెట్టి సుభాష్ మరియు ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం ఈ తెల్లవారుజామున కుటుంబ సమేతంగా భోగి మంటలను వెలిగించారు. ప్రజల్లో ఉన్న అశాంతి తొలగిపోయి,కొత్త వెలుగులు, ఆనందాలు,సిరి సంపదలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ,వేద పండితుల ఆశీస్సులు తీసుకుని,పూజలు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ప్రజలందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.మన తెలుగు



ప్రజలకు,దేశ విదేశాల్లో ఉన్న తెలుగుజాతి ప్రజలందరికీ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ మహా సంక్రాంతి పర్వదినాన ప్రజలందరి మనో వాంఛలు నెరవేరాలని, వారి కుటుంబాల్లో భోగ భాగ్యాలు,సిరి సంపదలు,ఎల్లలు లేని ఆనందం నింపాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటున్నానని అన్నారు. తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని, ఈ పండుగ శుభవేళ రాష్ట్ర ప్రజలందరు, రామ చంద్రపురం నియోజవర్గంలోని ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలుతో నిండిపోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ మంత్రి సుభాష్ భోగి, సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

## కూటమి ప్రభుత్వంలో కరెంట్ చార్జీలు కాక రేపుతున్నాయి

- ఎన్నికలు హామీల బహిరంగ సభలలో కరెంట్ చార్జీలు పెంచబోమని చెప్పిన కూటమి ప్రభుత్వం
- మాట మార్చి ప్రజలకు అదనపు భారంతో మోత మొగుస్తున్న కూటమి

**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ట్రూ అప్ చార్జీలు పేరుతో ప్రజలపై వేసిన విద్యుత్తు భారాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కాకినాడ జిల్లా కాజులూరు మండలం సిపిఎం పార్టీ మండల కన్వీనర్ ఒకుృ రాజబాబు డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి విద్యుత్ చార్జీలు పెంచమని ఎన్నికల్లో అనేక చోట్ల హామీలు ఇచ్చి ఈరోజు ఏరు దాటాక తెప్ప తగలేసే విధంగా విద్యుత్ చార్జీలు ప్రజలపై భారాన్ని వేసి ముక్కు పిండి చార్జీలు వసూలు చేస్తున్నారన్నారని, ఒక సామాన్యుడు ఒక ఫ్యాను ఒక లైటు వేసుకున్న పేదవాడు 300 కరెంటు కాలిస్తే మరో 200 రూపాయలు అదనపు చార్జి పడుతుందని, అలాగే 700 రూపాయలు కరెంటు కాలిస్తే మరో 300 రూపాయలు అదనపు చార్జీలుగా వసూలు చేస్తున్నారన్నారన్నారు.ఒకపక్క కరెంట్ చార్జీలు మోత మోగుతుంటే మరోపక్క నిత్యవసర వస్తువుల ధరలు సామాన్యుడికి అందుబాటులో లేవన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద వేస్తానన్న 20000 తక్షణమే వేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం పండగ సమయంలో యువత చెడుమార్గం వైపు వెళ్లకుండా ఆటల పోటీలు మరియు ఇంటిదగ్గర కుటుంబ సభ్యులతో స్నేహితులతోపండగ వాతావరణం తో గడపాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నంది కోళ్ల సత్తిబాబు గుబ్బల విష్ణు పెద్దిరెడ్డి రాజు బోండా ఆదినారాయణ సిరి రెడ్డి కుమార్ బోండా సత్యనారాయణ దూడల రాము మరియు



గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ


**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేశ్వరం, లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతి పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏలేశ్వరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ అనసూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు ప్రపంచ వ్యాప్తంగా కొనసాగుతున్నాయి అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, నిరుపేదలకు సేవలందించడం లో లయన్స్ క్లబ్ ముందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగ సత్య శ్రీనివాస్, ఏడివి ప్రసాద్, ఊర రాజబాబు, తూమురవుతు గురవయ్య, నర్ల చిదంబరం తదితరులున్నారు.



## ఆర్థిక సహాయం చేసిన ఎర్రవరం జన సైనికులు

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేశ్వరం,మండలంలోని ఎర్రవరం గ్రామంలో శనివారం రాత్రి ప్రమాదవశాత్తు పూరి గుడిసె కాలిపోయి సర్వస్వం కోల్పోయిన వారికి ఎర్రవరం జనసైనికులు ఆర్థిక సహాయం అందజేశారు.వివరాల్లోకి వెళ్తే ప్రమాదవశాత్తు పూరిగుడిసె కాలిని ఘటనలో డబ్బు,బట్టలు కాలిపోయి కట్టుబట్టలతో రోడ్డు మీద పడ్డ వారికి ఎర్రవరం జనసైన టీం తరఫున 5000 రూపాయలు, జన సైనికుడు గంగిరెడ్ల మణికంఠ 5000 రూపాయలు,లక్కీ వెంకట్రావు 500 రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా జనసైనికులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో కష్టాల్లో ఉన్నవారికి ఆదుకోవడమే లక్ష్యంగా జన సైనికులు పనిచేస్తున్నారు అన్నారు.





# ఎడ్ల బండ్ల పరుగుల పోటీ విజేతకు ఘన పౌర సన్మానం

### - రూ.5 వేల ముదునూరి మురళీ కృష్ణంరాజు కానుక

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని సంస్కృతీ సంప్రదాయాలను నేటి తరాల ప్రజలకు అవగాహన కల్పించడం ఒక ఎత్తు అయితే వాటిని భవిష్యత్తు తరాలకు వారసత్వ సంస్కృతిగా పదిలంగా అందించడం మరొక ఎత్తు. సంక్రాంతి పెద్దల పండుగల సందర్భంగా నేటి ప్రజలకు అవగాహన కలిగేవిధంగా ఎడ్ల పరుగు పందాలను ఎంతో ఆనందంగా ఉత్సాహంగా నిర్వహిస్తూ పాల్గొనే వారిలో ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని ప్రోత్సాహించడం ఓ సత్సంప్రదాయం. ఈ నేపథ్యంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలోని గౌరీ శంకరుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర స్థాయి ఎడ్ల బండ్ల పరుగుల పందేన్ని నిర్వహించారు. ఈ పందాలను ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రారంభించారు. జూనియర్, సీనియర్ విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీల్లోని విజేతలకు గౌరీ శంకరుల ఉత్సవ కమిటీ బహుమతులను ప్రదానం చేసింది. ఈ రాష్ట్ర స్థాయి ఎడ్ల బండ్ల పరుగు పందెం పోటీల్లో జూనియర్ విభాగంలో మొదటి స్థానం సాధించిన జువ్వల సత్తిబాబుని ముదునూరి మురళీ కృష్ణంరాజు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు, నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముదునూరి మురళీ కృష్ణంరాజు ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజేతను మురళీ కృష్ణంరాజు తన ఇంటికి సాదరంగా ఆహ్వానించారు. విజేతగా నిలిచి నందుకు జువ్వల సత్తిబాబును అభినందించారు. సత్తిబాబు విజయాన్ని ప్రశంసించారు. సత్తిబాబు విజయ జ్ఞాపకం శాశ్వతంగా పదిలంగా నిలిచి పోయేలా సత్తిబాబుకు శాలువా కప్పి ఘనంగా పౌర సన్మానం చేసారు. అంతే గాకుండా జువ్వల సత్తిబాబుకు రూ. 5,000 చెక్కును, కొత్త దుస్తులను కానుకలుగా ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు ముదునూరి మురళీకృష్ణంరాజు బహుకరించారు. ఈ అభినందన సత్కార కార్యక్రమంలో ఎంపీటీసీ 1 జువ్వల బాబులు, ఎంపీటీసీ 3 నానిపల్లి చంటి, కోలా తాతబాబు, చెకూరి రాంబాబు, బొల్లు నాగేశ్వరరావు, పోకనాటి వెంకటేశ్వరావు, జువ్వల దొరబాబు, దొడ్డిపట్ల లచ్చరావు, తుపాటి బాబ్జి, మర్రి సుబ్బారావు, బొల్లు రాజారావు, గోనగాని రామకృష్ణ, బొల్లు బాబ్జి, బొల్లు సత్తలు, దొడ్డిపట్ల కృష్ణ, గుమ్మిడి రామకృష్ణ, దాడి పుత్రయ, సిద్ధ అప్పలరాజు, కుప్పిన శ్రీను, నరసింహమూర్తి, బొమ్మల రావణ, బొల్లు నల్లబ్బాయి, కేశవరపు శ్రీను, దామలంక బాబ్జి, జువ్వల సత్యనారాయణ, కోన బాబ్జి, పెండియాల అబ్బు, తిమ్మిశెట్టి రాజా, జువ్వల ముసలయ్య, యాళ్ల యేసు, రాపా అప్పన్న, ముడదా యేసు, ముడదా గోపి తదితరులు పాల్గొన్నారు.

# యువతతోనే శక్తివంతమైన భారతదేశ నిర్మాణం సుసాధ్యం

### - శంఖవరంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** శక్తివంతమైన ఆధునిక భారత దేశ నిర్మాణం యువతతోనే సుసాధ్యం అవుతుందని భారత దేశ హిందూ ఆధ్యాత్మిక యువ తత్వవేత్త స్వామి వివేకానంద వెలువెత్తి చాటారని, ఆ పిలుపును ఆయన వారస యువకులంతా అందిపుచ్చు కోవాలని శంఖవరం మండల ప్రజా పరిషత్తు ప్రాథమిక పాఠశాల (మెయిన్) ప్రధాన ఉపాధ్యాయుడు కుర్రే వెంకటేశ్వర్రావు కోరారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గం శంఖవరం సిబ్బంది వీధి రామాలయం వద్ద స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన ఉత్సవాలను ఆదివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. వివేకానందుని చిత్ర పటానికి పూల మాలలను వేసి ఘనంగా నివాళులను అర్పించారు. జిల్లా టెలికాం మండలి సభ్యులు, గ్రామ జనసేనపార్టీ అధ్యక్షులు మేకల కృష్ణ అధ్యక్షత వహించి నిర్వహించిన ఈ వేడుకల సభలో ముఖ్య అతిథిగా వేంకటేశ్వర రావు మాట్లాడారు. ఇనుప కండలు, ఉక్కు నరాల యువత భారత దేశానికి అవసరమని 140 సంవత్సరాల క్రితమే స్వామి వివేకానంద పిలుపు నిచ్చి దేశం భవిష్యత్తు నిర్మాణంలో యువత ప్రాధాన్యతను నొక్కి చెప్పారు అన్నారు. దేశ యువతీ, యువకులు శక్తివంతంగా ఉండాలని, వ్యసనాలకు బానిసలు కావొద్దని ఆయన పిలుపు నిచ్చారని గుర్తు చేశారు. స్వామి వివేకానంద కోరిక మేరకు ప్రతి ఒక్కరు కూడా ఆయన లక్ష్య సాధనకు కృషి చేయాలని వేంకటేశ్వరరావు కోరారు. సభాధ్యక్షులు మేకల కృష్ణ మాట్లాడుతూ స్వామి వివేకనంద గొప్ప ఆధ్యాత్మిక నాయకుడు, తత్వవేత్త, ఆధ్యాత్మిక ఆలోచనా చింతనాపరుడని, భారతీయ హిందూ ధర్మం, సంస్కృతి, చరిత్రను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన గొప్ప ఆధ్యాత్మిక నేతని అని ప్రశంసించారు. భారతదేశాన్ని ఆధ్యాత్మికంగా జాగృతం చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండ్లలో యోగా, వేదాంత శాస్త్రాలను తన ఉపన్యాసాల ద్వారా, వాదనల ద్వారా పరిచయము చేసిన ఖ్యాతి ఆయనకి ఉంది. భారతదేశాన్ని ప్రేమించి, భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద. అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది. ఎంతో మంది ఆయనకు శిష్యులు అయ్యారు. పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి ఈయనే. 1893లో షికాగో మహా నగరంలో జరిగిన ప్రపంచ సర్వ మత జాతర / సమ్మేళనం (పార్లమెంట్ ఆఫ్ వరల్డ్ రెలిజియన్స్)లో తూర్పు దేశాల మత తత్త్వమును ప్రవేశ పెట్టి షికాగోలోను, అమెరికాలోని ఇతర ప్రాంతాల్లోని ప్రజల అభిమా నాన్ని స్వామి వివేకానంద చూరగొన్నారని మేకల కృష్ణ గుర్తు చేశారు. కార్యక్రమ ఆహూతులు 200 మందికీ స్వీట్స్ నూ మేకల కృష్ణ పంపిణీ చేశారు. శంఖవరం గ్రామ విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు జట్లా లక్ష్మణరావు, జట్లా నూకరాజు, ఎల్.ఐ.సి. ఉద్యోగి ఇసరపు వరప్రసాద్, కొల్లిబోయిన దేవి సూర్యభగవాన్, కొల్లిబోయి రాజు, సకిరెడ్డి పాపారావు, రేలంగి యేసుబాబు, పిల్లా సతీష్, మరోతి సూరిబాబు, సకిరెడ్డి నాగు, మామిడి వెంకటేష్, పాలపర్తి దోరబాబు,కర్రి అశోక్,చల్లపల్లి వంశీ,సకిరెడ్డి బాబి,కర్రి శ్రీనివాసు, గండేటి వెంకటేష్, కర్రి అమ్మాజీ, సురకాసుల యశోద, బిరుదల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమాలిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో
# ముగ్గుల పోటీలు



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** సంప్రదాయ సంక్రాంతి పోటీల్లో భాగంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ఇన్చార్జి వరుపుల తమ్మయ్యబాబు, జిల్లా కార్యదర్శి పెంటకోట మోహన్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. గ్రామ జనసేన నాయకులు కోరుకొండ అప్పారావు, కోలా వీరబాబు, కోరుకొండ శ్రీను,మాగాపు రాజా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలలో 38 మంది మహిళలు చిన్నారులు పాల్గొన్నారు. న్యాయ నిర్ణయేతల సమక్షంలో ఎంపిక చేపట్టారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు నాయకుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.ప్రథమ బహుమతి మగాపు సరోజకు నాలుగు తులాల వెండి గ్లాసు కోరుకొండ అప్పారావు బహుకరించగా, ద్వితీయ బహుమతి దాడిశెట్టి నందినికి మూడు తులాల వెండి గ్లాసు కోలా వీరబాబు బహుకరించారు.తృతీయ బహుమతి లోలగల సుహాసినికి అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వరుపుల తమ్మయ్య బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రామాలలో సాంప్రదాయ సంక్రాంతి జరుపుకోవాలని అన్నారు.ఈ ముగ్గుల పోటీలు ద్వారా మహిళలు చిన్నారులు మరింత ఉత్తేజంగా సంక్రాంతి వాతావరణం తీసుకొచ్చారని ఈ సందర్భంగా అన్నార.ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో సంక్రాంతి పండుగ సంతోషంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణయేతలు సుబ్బారావు, నూకరాజు, ఈశ్వరరావు, రాము, జనసేన నాయకులు వరుపులు సాయికిరణ్,ఇంద్రయ్య, కోరుకొండ శ్రీను,కట్టా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అన్నవరం సత్యదేవుని నిలయం రత్నగిరిపై సంక్రాంతి సంబరాలు

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా అన్నవరం దేవస్థానంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా... సంక్రాంతి శోభ సంతరించేలా... ఆలయ ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. కలియుగ దైవం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి దేవాలయం అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరాలకు నిలయం అయ్యింది. స్వామి సమక్షంలో నిర్వహించిన సంక్రాంతి వేడుకలు భక్త జనుల కనులకు విందు చేసాయి. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరంలోని రత్నగిరిపై కొలువు తీరిన శ్రీసత్యదేవ స్వామి వారి ఆలయాన్ని, రాజగోపురాలను విద్యుద్దీపాలతో, పూలమాలలతో అలంకరించారు. ఆలయ ప్రాంగణంలోని రామాలయం ఎదురుగా ఉన్న ప్రాంగణంలో పల్లెటూరి సంక్రాంతి శోభ ఏర్పాట్లు చేసారు. గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా... సంక్రాంతి శోభ సంతరించేలా ... ఆలయ ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. హిందూ బంధువులు అందరకు స్వాగతం పలుకుతూ గత ప్రాచీన వైభవమును తెలియజేసే పండుగులను భావితరాల పౌరులకు తెలియచేసే సత్సంకల్పంలో భాగంగా శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో పూర్తిగా తెలుగు ప్రజల సంస్కృతీ సంప్రదాయాలు, పల్లె వాతావరణం ప్రతిబింబేచేలా చెరకు గడలు, తాటిచెట్లు, ఈత చెట్టు, కొబ్బరి చెట్టు, గడ్డిమేటు, వరి కంకులు, ధాన్యపు రాశి, ఎడ్లబండి, వ్యవసాయ ట్రాక్టర్, కుమ్మరి సారె, నేలబావి, పిండివంల తయారీ, కోడిపుంజులు, పొట్టేలు, ఆవు దూడ, గంగిరెద్దులు, తామర కలువ పూల కొలను, కుమ్మరి సారె, రచ్చబండ, తాటి ఆకులతో వేసిన గుడిసె, చేద నీటి బావి వంటి వాటిని సహజత్వం ఉట్టిపడేలా ఏర్పాటు చేశారు. తెలుగు జానపద కళా రూపాలైన గంగిరెద్దులవాళ్ళు, బుడబుక్కల సాయిబు, జంగమ దేవర, కొమ్మదాసరి, హరిదాసులు తదితరులు ఇక్కడ కొలువు



తీరారు. ఈ కళాకారులు కళా విన్యాసాల కళా రూపాలు భక్తులను విశేషంగా ఆకట్టు కున్నాయి. సత్యదేవుని వార్షిక కల్యాణ వేదిక మీద సత్యదేవుడు, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను భక్తులు దర్శించేందుకు వీలుగా ఏర్పాటు చేసారు. సంక్రాంతి సంప్రదాయ వేడుకల్లో భాగంగా మొదటి రోజైన సోమవారం ఉదయం 5 గంటలకు స్వామి, అమ్మవార్లను వేద పండితుల వేద మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాల నడుమ వార్షిక కల్యాణవేదిక వద్దకు తోడ్కొనివచ్చి పండితులు ప్రత్యేకపూజలను నిర్వహించారు. 6 గంటలకు భోగి పండుగను నిర్వహించారు. తుని తపోవనం స్వామీజీ సచ్చిదానంద సరస్వతి భోగి మంటను వెలిగించారు. భోగిపళ్ళు వేసేందుకు గాను చిన్నారులను ఉదయం 9 గంటలకు అధికారులు అను?మతించారు. భోగి మంటల ఘట్టం అనంతరం సంక్రాంతి విశిష్టతపై భక్తులను ఉద్దేశించి స్వామీజీ సచ్చిదానంద సరస్వతి అనుగ్రహ భాషణ ప్రసంగ ఆధ్యాత్మిక సందేశం ఇచ్చారు. శ్రీ రాజా వేంకటరాయ కళా మందిరంలో వివిధ కళా, సాంస్కృతిక ప్రదర్శనా కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణ అధికారి, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ వీర్ల సుబ్బారావును, సహాయక కార్యనిర్వహణ అధికారి కె.కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు
# చీరలు..దుప్పట్లు పంపిణీ

### - యువజన సహాయ సంఘం సేవలు హర్షనీయం



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** మండపేట యువజన సహాయ సంఘం ఆధ్వర్యంలో భోగి పర్వదినాన స్థానిక వల్లూరి వారి వీధి పెద్ద నూతి సెంటర్ వద్ద నిరుపేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.1979లో మొట్టమొదటిసారిగా ఈ సంస్థ ప్రారంభించి ఈ సేవా కార్యక్రమం ప్రతి ఏటా నిర్వహించడం విశేషం.46 వ వార్షికోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంఘం సీనియర్ సభ్యులు వల్లూరి సంజీవరావు, అబ్బాస్ హుస్సేన్, వంక విశ్వనాథం, వల్లూరు సత్యనారాయణమూర్తి లు హాజరయ్యారు.సుమారు 400 మందికి చీరలు 800 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ఎన్ ఫౌండేషన్ తరపున ఇనపకోళ్ల సత్యనారాయణ 1200 మందికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పెద్దలు, యువజన సంఘం సభ్యులు,ఐఎస్ఎన్ ఫౌండేషన్ చైర్మన్ ఇనపకోళ్ల సత్యనారాయణ (ఐ ఎస్ ఎన్) తదితరులు పాల్గొన్నారు .

# విద్యుత్ ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై భారం

### - వళ్ళు రాజబాబు మండల సిపిఎం నాయకులు

**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ట్రూ ఆప్ చార్జీలు పేరుతో ప్రజలపై వేసిన విద్యుత్తు భారాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం సిపిఎం పార్టీ మండల కన్వీనర్ వళ్ళురాజబాబు డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి గారు విద్యుత్ చార్జీలు పెంచమని ఎన్నికల్లో అనేక చోట్ల హామీలు ఇచ్చి ఈరోజు ఏరు దాటాక తెప్ప తగలేసే విధంగా విద్యుత్ చార్జీలు ప్రజలపై భారాన్ని వేసి ముక్కు పిండి చార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. ఒక సామాన్యుడు ఒక ఫ్యాను ఒక లైటు వేసుకున్న పేదవాడు 300 కరెంటు కాలిస్తే మరో 200 రూపాయలు అదనపు చార్జి పడుతుందని అలాగే 700 రూపాయలు కరెంటు కాలిస్తే మరో 300 రూపాయలు అదనపు చార్జీలుగా వసూలు చేస్తున్నారన్నారు ఒకపక్క కరెంట్ చార్జీలు మోత మోగుతుంటే మరోపక్క నిత్యవసర వస్తువుల ధరలు సామాన్యుడికి అందుబాటులో లేవన్నారు .రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద వేస్తానన్న 20000 తక్షణమే వేయాలని డిమాండ్ చేశారు ప్రస్తుతం పండగ సమయంలో యువత చెడుమార్గం వైపు వెళ్లకుండా ఆటల పోటీలు మరియు ఇంటిదగ్గర కుటుంబ సభ్యులతో స్నేహితులతోపండగ వాతావరణం



తో గడపాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో నంది కోళ్ల సత్తిబాబు గుబ్బల విష్ణు పెద్దిరెడ్డి రాజు బోండా ఆదినారాయణ సిరి రెడ్డి కుమార్ బోండా సత్యనారాయణ దూడల రాము మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# వృద్ధులకు నూతన వస్త్రాలు వితరణ

**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** భోగి,సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజమండ్రి రూరల్ బొమ్మూరు వివేకానంద మహరోగి ఆరోగ్య కేంద్రంలో వృద్దులకు నూతన వస్త్రాలు, పండ్లు వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు బళ్లా శ్రీనివాసరావు, అధ్యక్షులు అల్లంకి మణికంఠ, కార్యదర్శి ఆశపు శ్రీనివాస్, కోశాధికారి రెడ్డి బీమేష్,మాజీ కార్పోరేటర్ బళ్ళా సత్యవతి, గౌరవ సలహాదారులు కొడమటి బొవర్రాజు, పిచ్చుక అనిల్ కుమార్, కాలెపు వర ప్రసాదరావు, ఉపాధ్యక్షులు మావూరి సాంబశివరావు, తూతిక బాల సుబ్రహ్మణ్యం, కాలెపు శేఖర్, కాలెపు శ్రీనివాస్, బళ్లా కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.




### మండలంలోని మరణించిన పలు కుటుంబాలను

# పరామర్శించిన బొడ్డు వెంకటరమణ చౌదరి

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ పుక్కాల శ్రీనివాస్ తండ్రి మరణించారు. రఘుదేవపురం గ్రామంలోనే కాండ్రు విశ్వనాథం పెద్ద కుమారుడు ఇటీవల కాలంలో మరణించారు. కాటవరం గ్రామంలో చిట్టూరి కాశి తండ్రి మరణించగా ఈ విషయాన్ని తెలుసుకొని రాజమండ్రి డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి వారి కుటుంబాలను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా 20వ నూతన సంవత్సర ఆశీర్వాద కూడిక



- కొమ్ము సత్తిబాబు ఆధ్వర్యంలో పేదలకు వస్త్రాలు పంపిణీ
- క్రైస్తవ్యం మతం కాదు మార్గం..
ప్రతి ఒక్కరూ క్రీస్తు ప్రేమను పొందాలి
- రేవ.కోడె మోజెస్ బాబు
- పలువురు ప్రముఖులను సత్కరించిన పెందుర్తి అభిరామ్

**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం ఎస్సీ సెల్ నాయకులు కొమ్ము సత్తిబాబు ఆధ్వర్యంలో రాజానగరం స్థానిక కొండ గుంటూరులో 20వ నూతన సంవత్సర ఆశీర్వాద కూడిక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అదితిగా తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పెందుర్తి అభిరామ్ చేతుల మీదగా 200 మందికి వృద్దులకు,విద్యార్థులకు వితంతులకు నూతన వస్త్రాలు ముఖ్య అతిథులు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజానగరం ఎస్సీ సెల్ కార్యదర్శి డాక్టర్ ఖండవిల్లి లక్ష్మీ,మాజీ జడ్పిటిసి కొల్లం రత్నం,ఎమ్మార్పీఎస్ నాయకులు కొత్తపల్లి రఘు, జనసేన జిల్లా కార్యదర్శి నీకూరి రవికుమార్ , మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వేమగిరి వెంకట్రావు, మాజీ సర్పంచి పసలపూడి శ్రీనివాస్,టీడీపి సీనియర్ నాయకుడు మల్లవరపు సత్యానందం,దొండపాటి లాజరు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సర వేడుకలో రేవ. కోడె మోజెస్ బాబు,పాస్టర్ సిర్రా స్టీఫెన్ బాబు దేవుని వర్తమానం అందించారు. బ్రదర్ చంద్రమళ్ళ రాజు మాస్టర్ ను శాలువ కప్పి పూలమాలతో గౌరవంగా సత్కరించారు. అనంతరం వేడుకలకు విచ్చేసిన విశ్వాసులకు 600 మందికి ప్రేమ విందును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు మాజీ జన్మభూమి కమిటీ నెంబర్ యార్లగడ్డ రాజబాబు,కొండ గుంటూరు గ్రామ సేవకులు, విశ్వాసులు మహిళలు పెద్దలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ రాకతో వెలవెలబోతున్న మార్కెట్లు

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ వచ్చాక ప్రజల చేతిలో డబ్బుల్లేకుండా పోయాయని, ఫలితంగా మార్కెట్లు వెలవెల బోతున్నాయని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. డైలీ ఫైనాన్స్ లు మళ్ళీ ఆరంభమయ్యాయని ఆయన విచారం వ్యక్తంచేసారు. గత ఐదేళ్ల జగనన్న పాలనలో ఇలాంటి సందర్భాలు లేవన్నారు. భోగి పండుగ సందర్భంగా స్వగృహం ఓ.ఎన్.జి.సి ఆఫీస్ ప్రక్కన 'లా ఫ్లోరా' అపార్ట్మెంట్స్ దగ్గర భరత్ స్వగృహం దగ్గర సాంప్రదాయ పద్ధతిలో భోగి వేడుకలు సోమవారం ఉదయం ఘనంగా జరిగాయి. సంప్రదాయంగా భోగిమంట వేసి, భోగి పిడకల దండలు వేశారు. హరిదాసుల సంకీర్తన, కోడి పుంజులతో సందడి చేసారు. రాష్ట్ర బిసి నాయకులు మార్గాని నాగేశ్వర రావు, ప్రసూన దంపతులు, భరత్ సోదరి జోస్న , రాజమండ్రి సిటీ నియోజక వర్గానికి సంబంధించిన వైయస్సార్ కాంగ్రెస్



పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు. ఈసందర్బంగా మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగిరోజున భోగ భాగ్యాలతో, సంక్రాంతి రోజున సుఖ సంతోషాలతో, కనుమ నాడు కన్నుల పండువగా పండగ జరగాలని అయన ఆకాక్షించారు. జగనన్న ఏదో పథకం పేరుతొ ప్రజల చేతిలో డబ్బులు పెట్టేవాడిని ఆయన గుర్తుచేసారు. ప్రస్తుతం ప్రజల చేతిలో డబ్బుల్లేక రోజువారీ ఫైనాన్స్ మీద ఆధారపడే పరిస్థితి వచ్చిందని, కూటమి

- ప్రజల చేతిలో డబ్బులు లేవు - రోజువారీ ఫైనాన్స్ లు ప్రారంభం
- గత ఐదేళ్ల జగన్ పాలనలో ఇలాంటి సందర్భాలు లేవు
- రాబోయే రోజులు ఎలా ఉంటాయో ప్రజలే అర్థం చేసుకోవాలి
- ప్రజలకు మళ్ళీ మంచి రోజులు రావాలి, ఆనందంగా ఉండాలి
- సంక్రాంతి తర్వాత కార్యాచరణతో జనంలోకి 'జగన్'
- మార్గాని భరత్ రామ్ స్వగృహం దగ్గర భోగి సందడి

ప్రభుత్వం ఏర్పడిన ఏడునెలల కాలంలోనే ఇలా ఉంటె రాబోయే రోజుల్లో ఎలా ఉంటుందోనని భరత్ రామ్ వాపోయారు. పూర్వం కాలం నుంచి రైతుల శ్రమకు ప్రతిఫలంగా ధాన్యం ఇంటికి చేరేదని, అందరూ ఆనందంగా సంక్రాంతి వేడుకలు జరుపుకునేవారని ఆయన గురుచేసారు.మళ్ళీ అలాంటి రోజులు రావాలని, ప్రజలకు మంచి జరగాలని అయన ఆకాంక్షించారు.

సూపర్ సిక్స్ పేరిట హామీలు గుప్పించి ఏ ఒక్క హామీ నిలబెట్టుకోవడం లేదని, ఫలితంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడు తున్నారని, అందుకే సంక్రాంతి తర్వాత ఒక కార్యాచరణతో జనంలోకి జగనన్న వస్తారని, ప్రజల పక్షం నుంచి పోరాటం చేస్తారని భరత్ వ్యాఖ్యానించారు. ప్రజలకు మంచి చేయడం కోసం జగన్ ప్రయత్నం చేస్తారని అన్నారు.

# నవయుగ ధన్వంతరి డాక్టర్ యల్లాప్రగడ



**రాజమహేంద్రవరం,వి శ్వం వాయిస్ న్యూస్:** ప్రపంచ మానవాళి ఆరోగ్యానికి ఆజన్మాంతం కృషి చేసిన నవయుగ ధన్వంతరి డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావని పీఎంపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు అన్నారు. ఆదివారం డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు 130వ జయంతోత్సవం స్థానిక హుక్కుంపేట గోదావరి రుచులు కాన్ఫరెన్స్ హాల్ నందు కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు రహమాన్ ఖాన్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వీబీటీ రాజు మాట్లాడుతూ 1895 జనవరి 12 జన్మించిన యల్లాప్రగఢ తన జీవితమంతా దివ్యౌషధ అన్వేషణ కొరకే వెచ్చించారని ఈయన కనిపెట్టిన టెట్రాసైక్లిన్, ఆరోమైసిన్, ఫోలిక్ యాసిడ్, హెట్రాజన్, మెథా ట్రెక్సేట్ వంటి ఔషధాలతో నేటి వైద్య రంగానికే మార్గదర్శకుడయ్యారని అన్నారు. విశిష్ట అతిధిగా విచ్చేసిన రాజమండ్రి మున్సిపల్ కార్పోరేషన్ విశ్రాంత ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎమ్వీఆర్ మూర్తి మాట్లాడుతూ నేటి వైద్యులు డాక్టర్ యల్లాప్రగడ ను ఆదర్శంగా తీసుకుని సేవలందించాలని, ఆయన జీవితాన్ని మానవాళి కోసం త్యాగం చేసిన మహనీయులని అన్నారు. అనంతరం జరిగిన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సులో స్థానిక పల్స్ హాస్పిటల్ కు చెందిన గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ కోసూరు వంశీ కృష్ణరాజు, డాక్టర్ కల్లూరు లక్ష్మణ్ లు మాట్లాడుతూ నేటి జీవనశైలి కారణంగా, అధిక ఒత్తిడి, మద్యపానం, ధూమపానం, వ్యాయామం లేకపోవడంతో గుండె వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా అధ్యక్షుడు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పి దేవానందం, జిల్లా కోశాధికారి పి చిన్ని, మండల కార్యదర్శి మట్టారమేష్, పశ్చి మగోదావరి జిల్లా కార్యదర్శి ఎస్కే సుభాన్, ఏలూరు జిల్లా అధ్యక్షులు ఆనందం సుబ్బారావు, కార్యదర్శి ఎమ్ జయరామ్, కేఎస్ఎస్ఎన్ రెడ్డి, ఎ సురేష్ బాబు లతో పాటు అధిక సంఖ్యలో సభ్యులుపాల్గొన్నారు. అనంతరం వైద్యులను సభ్యులు ఘనంగా సత్కరించారు.

### చిన్నారులకు రూ.7 వేలు విలువచేసే

# కరాటే కిట్టు అందచేత



**రాజమహేంద్రవరం, రూరల్ ,విశ్వం వాయిస్ న్యూస్:** పిడింగొయ్యి గ్రామానికి చెందిన కరాటే చిన్నారులకు రూ.7 వేల విలువచేసే నాన్ సాక్స్,కరాటే కిట్టును కరాటే కోచ్ పంచికట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెల్లమేకల సూర్యకృష్ణ,మణి దంపతుల చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా తెల్లమేకల సూర్యకృష్ణ మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడంవల్ల ఆత్మ విశ్వాసం,శారీరక దారుఢ్యం పెరుగుతుందన్నారు. బాలికలు,యువతుల ఆత్మరక్షణకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈకార్యక్రమంలో పంచికట్ల ఉమా మహేశ్వరరావు పి.లక్ష్మి లావణ్య, జి.నాగదుర్గ తేజ పంచికట్ల సుకన్య, బి.శ్రీకర్, పంచికట్ల హేమ,టి. వెంకటాభిరాం,టి. సాహితి.బి అమూల్య, బి.దేవి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా లో పోస్టులు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలి

### యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి : పెందుర్తి అభిరామ్

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సోషల్ మీడియాలో పెట్టే పోస్టులు ప్రజలకు ఉపయో గకరంగా ఉండాలే కానీ అవతలి వారి వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా ఉండకూడదని ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ (మినిస్టర్ )పెందుర్తి వెంకటేష్ తనయుడు పెందుర్తి అభిరామ్ ప్రజలను కోరారు. మనకు కూడా ఒక కుటుంబం ఉంటుందని మనకు వ్యక్తిగత గౌరవం ఉందన్న సంగతిని ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలని, సంక్రాంతి సందర్భంగా యువకులు చదువుకున్న వారు ఎదుటివానికి సంస్కారం నేర్పించే విధంగా ఉండాలని మద్యం త్రాగి రోడ్డెక్కి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే వారిగా ఉండకూడదని డ్రగ్స్ తీసుకుని ప్రజలపై దాడి చేయడం తగదని అన్నారు. సీతానగరం మండలంలో ఇంటర్ కాలేజీలో, గ్రామాలలో ఇలాంటి సంఘటనలు వరుసగా జరుగుతున్నాయని అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే సీతానగరం మండలం మరో బ్లేడ్ బ్యాచ్ గా, గంజాయికి అడ్డాగా తయారయ్యేలా ఉందని, ప్రజలు



తమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. చాలా ఆనందంగా ఆహ్లాదంగా ఉండే మండలాన్ని ఇలాంటి గొడవలను, సంస్కృతిని తీసుకొస్తున్న వారిలో విద్యార్థులు ఉన్న ప్రజలలో ఉన్న ఏ పార్టీలో ఉన్న ఎలాంటి వారైనా సరే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మా మంత్రి నారా లోకేష్ తెలియజేసినట్టు యువత అంతా ఈ సంక్రాంతి నుండి సరైన మార్గంలో నడవాలని తప్పుడు మార్గం ఎంచుకోకుండా దయచేసి తమ తల్లిదండ్రులకు చెడ్డ పేరు తీసుకురాకూడదని తెలియజేశారు. ప్రజలు జరుగుచున్న అరాచకాలకు బయటకు రావడానికి భయ భ్రాంతులకు గురవు తున్నారని ఇలాంటి సంస్కృతి గత ప్రభుత్వంలో ఉండేదని మీడియా కూడా దీనిపై దృష్టి పెట్టాలని తెలియజేశారు.

# నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన పెందుర్తి అభి రామ్



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రంలో చీఫ్ మినిస్టర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ (మినిస్టర్) పెందుర్తి వెంకటేష్ తనయుడు పెందుర్తి అభిరామ్ రాజానగరం నియోజకవర్గ ప్రజలందరికీ పత్రికా ముఖంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ భోగి మంటలు వేసుకుని సంతోషంగా గడ పాలన్నారు. గత ప్రభుత్వంలో రోడ్లను అస్సలు పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వం వచ్చాక సంక్రాంతి పండుగకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలను దృష్టిలో పెట్టుకుని , ప్రజలు సొంత గ్రామాలకు క్షేమంగా రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, మంత్రివర్యులు లోకేష్ రహదారులను నిర్మించి సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు సంతో షంగా వారి గ్రామాలకు చేరుకుని సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకొనేలా రోడ్లను నిర్మించారని, ప్రజలు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం ద్వారా మరింత లబ్ధి ప్రజలకు కలుగుతుందని, మా కూటమి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గం దినదిన అభివృద్ధి చెందడం, కూటమి నాయకులను ప్రజలను కలుపుకొని వెళ్లడం ఆనందంగా ఉందని తెలియజేశారు. మా తెలుగుదేశం సభ్యులందరికీ పేరుపేరునా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ జేస్తున్నానని అన్నారు. సంక్రాంతి సందర్భంగా ప్రజలందరూ సంతోషంగా ఆనందంగా ఉండాలని కోరుతున్నానన్నారు.

### అభయాంజనేయస్వామి ఆలయంవద్ద

# సంక్రాంతి సంబరాలు

### - సందడి చేసిన హరిదాసు, గరగ నృత్యాలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** శివజ్యోతి థియేటర్ చైతన్య టాక్సీ స్టాండ్ వద్ద ఉన్న అభయాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ అధ్యక్షుడు ముదిగంటికృష్ణ మాచార్యులు, వీరపండు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. సంక్రాంతి వేడుకల్లో భాగంగా భోగి మంటలు,రంగవల్లులు, హరిదాసు, గరగ నృత్యాలు కనువిందు చేశాయి. ముఖ్య అతిథులుగా ఇన్నీసుపేట కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ కోళ్ళ బాబు, ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ చల్లా శంకరరావు, గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ పాల్గొన్నారు. అనంతరం వారితో పాటు భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మణరావు, వారి కుమారుడు వారి కుమారులు పవన్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సంక్రాంతి సంబరాల్లో కొండపల్లి వెంకట రమణ, పరుశు రాం,వెంకటరాజు, నాగేశ్వరరావు, రామారావు, బాబి,బర్ల అప్పారావు, గోరి వీరభద్రరావు, భంజనేని, తదితరులు పాల్గొన్నారు.

### కోరుకొండ శ్రీ రంగనాథస్వామి ఆలయంలో

# ఘనంగా గోదా కళ్యాణం

### - రంగరాజ బట్టర్, వేదపండితులకు పౌరసత్కారం

**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** కోరుకొండ శ్రీ రంగనాథస్వామి ఆలయంలో వేద పండితులు పవన్ కుమార్ ఆచార్యులు, పెదపాటి గిరిధర్, సంతోష్ ఆధ్వర్యంలో గోదాదేవి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం నరసన్న ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎస్పి రంగరాజ బట్టర్ సమక్షంలో శ్రీ రంగనాథస్వామి ఆలయంలో గోదా కళ్యాణం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు పశ్చిమ గోనగూడెం గీత మందిర్, కోరుకొండ ఆర్టిసి కాంప్లెక్స్ వద్ద ఉన్న శ్రీ భూ సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. గోదాదేవి కల్యా ణోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని, గోదా కళ్యాణ్ ఉత్సవాన్ని కనులారా తిలకించి భక్తిపార్వశంతో పులకించారు. అనంతరం భక్తులు విష్ణు సహస్ర నామం, లలిత సహస్రనామాన్ని ఆలపించారు. అనంతరం ధనుర్మాసం సందర్భంగా నెలరోజుల పాటు తిరుప్పా అత్యంత వైభవంగా నిర్వహించినందుకు అన్నవరం దేవస్థానం అధి కారులు, గ్రామస్తులు ధర్మకర్త ఎస్పి రంగరాజ బట్టర్, వేద





పండితులకు పూలమాలవేసి సాలువతో ఘ నంగా సత్కరిస్తూ, కృతజ్ఞతాభివందనం తెలియ జేశారు. అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జీవకారుణ్య సంఘంలో ఘనంగా భోగి



- ఈవో ఎం.వి.ఎస్.ఎస్.ఎస్.శర్మ ఆధ్వర్యంలో భోగి పండుగ
- వృద్ధులకు చీరలు, లుంగీలు, పిల్లలకు గాలిపటాలు, స్వీట్లు పంపిణీ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** లాలా చెరువు శ్రీ గౌతమి జీవకారుణ్య సంఘం వృద్ధులకు సమక్షంలో సోమవారం భోగి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈవో ఎం.వి.ఎస్.ఎస్.ఎస్.శర్మ ఆధ్వర్యంలో సంప్రదాయంగా భోగిమంటలు వేసి వృద్ధులకు స్వీట్లు, చీరలు,లుంగీలు,పిల్లలకు గాలిపటాలు అందచేశారు.ఈ సందర్భంగా ఈవో శర్మ మాట్లాడుతూ ఏటా జీవ కారుణ్య సంఘం వృద్దులు,అనాధ బాలల మధ్య సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తుంటామని ఈ ఏడు కూడా అలాగే చేస్తున్నామని చెప్పారు.జీవకారుణ్య సంఘం లోని వృద్ధుల కళ్ళలో పండుగ ఆనందంవెల్లివిరుస్తోందని,వారు తాము ఒంటరి కాదు...తమకు అందరూ ఉన్నారనే భావన కలగచేసేందుకు ఇలా ఏటా భోగి, సంక్రాంతి నిర్వ హిస్తుంటామని చెప్పారు.వృద్ధాశ్రమంలో సంప్రదా యబద్ధంగా అలంకరణ చేసి సంక్రాంతి శోభ తీసుకు వచ్చామని ఈవో శర్మ వివరించారు.భోగి మంటలు వేయ దంతోపాటు తమకు నూతన వస్త్రాలు అందచేయడంతో వృద్ధులు సంతోషం వ్యక్తంచేశారు.అనాధ బాలలకు గాలిపటాలు అందించడంతో వారు కేరింతలుకొట్టారు. కార్యక్రమలో సీనియర్ అసిస్టెంట్ వి.ఈ రాజు, పి.రామ్మోహనరావు, పి.విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### తాతపూడి జైశీల సహాయార్థం అనాధ పేదచిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ

**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం కొంతమూరు గ్రామంలో బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ హెచ్.ఐ.వి పాజిటివ్ పిల్లల కొరకు ప్రతి నెల నిర్వహిస్తున్న పౌష్టికాహార పంపిణీ కార్యక్రమంలో భాగంగా జనవరి నెలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాని ఉద్దేశించి సంస్థ కార్యదర్శి తాతపూడి జయశ్రీ మాట్లాడుతూ మా సోదరి తాతపూడి జైశీల ఆర్థిక సహాయం తో అనాథ పేద పిల్లల పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాన్ని చేశారని ఆమె పేర్కొన్నారు. మరింతమంది దాతలు వీరిని స్ఫూర్తిగా చేసుకుని ఈ కార్యక్రమానికి విరాళాలు అందించాలని పుట్టినరోజు పెళ్లిరోజు వేడుకలను తమ కుటుంబ సభ్యు



లతో బంధువులతో స్నేహితులతో కలిసి ఇటు వంటి వారి మధ్య జరుపుకొని వీరికి సహాయం చేయాలని తద్వారా ఈ పేద పిల్లలకు తగిన పౌష్టికాహారం అందించేవారు అవుతారని వారు పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సి.హెచ్ ప్రదీప్ కుమార్,వైఆర్ జి చైల్డ్ కేర్ ఫెసిలి టేటర్స్ భారతి స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్ కుటుంబానికి సాయం

**చింతపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల 7న చిలికల వీధి గ్రామంలో మృతి చెందిన ఆటో డ్రైవర్ ఉల్లి బాబురావు కుటుంబానికి ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు సం పరి రమణ చేతుల మీదుగా ఆర్థిక సహాయం చేయడం జరిగిందని లో తుగడ్డ జంక్షన్ సిద్ధి వినాయక యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రసా ద్, అరుణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, బాబురావు ఆటో నడుపుకుని కుటుంబాన్ని పోషించుకునే వాడని, ఆయన మరణంతో కుటుంబం చిన్నభిన్నమైందన్నారు. 50 కేజీ లు బి య్యం, నిత్యావసర సరుకులు, ఆర్థిక సాయం చేయడం జరిగి ందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అభి, చిన్న, రాము, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



## ప్రమాదకరంగా కల్వర్టు


**అరకులోయరూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారా మ రాజు అరకు ఎండపల్లివలస మధ్య మురద గడ్డ వంతెన వద్ద రోడ్డులో ఉన్న కల్వర్టు ప్రమాదకరంగా ఉంది. ఈ రోడ్డ పాడేరు,అరకు ప్రధాన రహదారి కావడంతో నిత్యమూ వందలాది వాహనాల రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ వంతెన వద్ద కల్వర్టు కూలిపోవడం ప్రమా దకరంగా మారింది. వాహనదారులు ఏ మాత్రం ఆదమర్చిన ప్రాణానికే ముప్పు ఏర్పడే పరిస్థితి నెలకొంది. ఇక్కడ ఇటీవల చాల ప్రమాదాలు చోటు చేసుకు న్నాయి. అధికారులు ప్రజాప్రతినిధులు నిత్యం ఈ రోడ్డుపై రాకపోకలు సాగి స్తుంటారు,కానీ ఎవ్వరు కూడా పట్టించుకోకుండా చూస్తూ చూడనట్టు వ్యవ హరించడం పై వాహనదారులు మండిపడుతున్నారు.



# పూర్వీకుల ఆచారాలు , సాంప్రదాయాలు అలవర్చుకోవాలి

**జెకెసిటి ట్రస్ట్ చైర్మన్ ఆయుర్వేద వైద్యులు డా.జమాల్ ఖాన్**
**సంక్రాంతి క్రీడా విజేతలకు డా.జమాల్ ఖాన్ బహుమతులు ప్రధానం**





**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :**
తెలుగువారి అతిపెద్ద పండుగ సుఖ సంతోషాలకు వేదిక సంక్రాంతి పండుగ సందర్భంగా అల్లూరి జిల్లా ఎటపాక మండలం నల్లకుంట గ్రామంలో సోమవారం నిర్వహించిన ముగ్గుల పోటీ, కుర్చీలాట, ఆర్చరీ , క్రికెట్ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు డా.జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 20 వేల నగదును జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ , ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నపరాజు చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. నల్లకుంట గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన విజేతల కార్యక్రమంలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డా.జమాల్ ఖాన్ పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి సంక్రాంతి పండుగ మాదిరిగానే గిరిజన ఆదివాసి సాంప్రదాయ పండుగలైన భూమి పండుగ, కెచ్చల పండుగ, పచ్చ పండుగ, దేవర ఉత్సవాలను ప్రతి ఒక్కరు జరుపుకోవాలని పూర్వీకుల ఆచార సాంప్రదాయాలను అలవర్చుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. యువకులు, మహిళలు విద్యలో అభివృద్ధి చెంది సాంకేతిక నైపుణ్యాన్ని కలిగి ఉండాలని క్రమశిక్షణతో జీవితాన్ని కొనసాగించాలని , విద్యలో రాణించి క్రీడల్లో విజేతలుగా నిలిచి ఉన్నత ఉద్యోగాలను పొందాలన్నారు. అనంతరం క్రికెట్, కుర్చీలాట, ఆర్చరీ , ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎటపాక సిఐ కన్నపరాజు, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, మండల ఎంఈఓ సరియం రాజులు, టీడీపి అరకు పార్లమెంట్ కార్యదర్శి పెనుబల్లి సాయిబాబు, ఎటపాక మండల ఎస్టీసెల్ నాయకులు కనితి మధు, సర్పంచ్ తెల్లం రాములమ్మ, గౌరీదేవిపేట సర్పంచ్ ఉలవల శివకనకరాజు, నాయకులు పి సాల్మన్ రాజు, అమరవరపు రాము, చంద్రు రాజా, కొమరం నాగేశ్వరరావు, తేజ, జంపన్న , జెకెసిటీ ట్రస్ట్ సభ్యులు ఎస్.కె.షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి

**- భోగి మంటలో విద్యుత్ బిల్లులు దహనం**





చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:
రాష్ట్రంలో ఏర్పడినటువంటి నూతన ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న విద్యుత్ వినియోగదారులపై 16,000 కోట్లు భారాలు వేస్తూ విద్యుత్ చార్జీలను పెంచిందని, పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చింతూరు మండలంలో వివిధ గ్రామాల్లో భోగిమంటల్లో విద్యుత్ బిల్లులను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్, కార్యదర్శివర్గ సభ్యులు సిసం సురేష్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని హామీ ఇచ్చి ఎన్నికలు గెలిచిన ఆరు నెలలకే 16 వేల కోట్లు రాష్ట్ర ప్రజలపై బారాలు వేసిందని ఇది అత్యంత దుర్మార్గమని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రజల ఆదాయ స్థాయి పెరగపోక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రజలపై ప్రభుత్వాలు చేసే తప్పిదాలను ప్రజల పైన రుద్దడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. విద్యుత్ పంపిణీ సంస్థలకి రాష్ట్ర ప్రభుత్వాలు బకాయిలు పెట్టి ప్రజల నుండి వసూలు చేయదానికి సిద్ధపడటం దుర్మార్గమని అన్నారు. అదా నీతో లోపాయికారి ఒప్పందాలు చేసుకొని విద్యుత్ని ప్రైవేట్ కంపెనీలకు అప్పచెప్పేందుకు ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రజలందరూ అర్థం చేసుకుని ప్రజా వ్యతిరేక విధానాలపైన నిరసనలు తెలియజేయాలని అన్నారు. తక్షణమే పెంచిన విద్యుత్ ఛార్జిలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎర్రం శెట్టి శ్రీనివాస్, ముర్రం రంగమ్మ, వేక రాజ్ కుమార్, పాండు సుబ్బారావు, పాండు నాగార్జున్, కారం రాజయ్య, కలుముల మల్లేష్, కూర సత్యనారాయణ, సోడి లేనిన్ తదితరులు పాల్గొన్నారు



## భోగి పండుగ సంబరాలు తో మండల ప్రజలు

కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలోని అన్ని గ్రామాలలో భోగి పండుగ సంబరాలు అట్టహాసంగా జరిగాయి. భోగి పండుగ సందర్భంగా ప్రజలు తెల్లవారుజామునే భోగి మంటలను వెలిగించి భోగి పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. ప్రతి ఇంటి ముందు మహిళలు రంగురంగు ముగ్గులతో, గొబ్బిళ్ళతో అలంకరించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన బంధువులతో, ప్రతి ఇల్లు పండగ వాతావరణాన్ని సంతరించుకుంది.

## తూర్పు గోదావరి జిల్లా



### హుకుంపేట డి-బ్లాక్ లో
## సంక్రాంతి సంబరాలు

**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:**
ఓబీసీ మోర్చా జిల్లా ఐ టి సెల్ కన్వీనర్ పట్నాల నాగార్జున ఆధ్వర్యంలో మకర సంక్రాంతి పండుగ పురస్కరించుకొని,మన రాజమండ్రి రూరల్ శాటిలైట్ సిటీ డి-బ్లాక్ లో గౌతమీ నగర్ ఉన్న అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు భోగిపళ్ళు ఉత్సవ కార్యాక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. గర్భిణులు మరియు 3 సం.లోపు వయస్సు పిల్లలు ఉన్న తల్లులకు పౌష్టికాహారం (న్యూట్రిషన్ ఫుడ్ ) మరియు పిల్లలు చదువుకొనుట కు పుస్తకాలు, పెన్స్,పలకలు,ఆట వస్తువులు మరియు అంగన్వాడీ కేంద్రంలో నిత్య అవసరమైన సదుపాయం ఫ్యాన్ ను బీజేపీ పార్టీ పెద్దలు, కార్యకర్తలు,సన్నిహితులు మరియు స్నేహితుల మధ్య అందజేయడం జరిగింది. ముఖ్య అతిథిలుగా బీజేపీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు బొమ్మల దత్తు,ఓబీసీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపిశ్రీనివాస్,నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యానపు యేసు,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కాలేపు సత్య సాయి,బీజేపీ రూరల్ మండల అధ్యక్షులు శివ కుమార్, మట్టా నాగ బాబు,షేక్ సాజిద్,కుమార్ యాదవ్,కొంతం కృష్ణ,మన్నెం శ్రీనివాస్,రామారావు,కుబేర రావు,జగన్నాథం,సిద్ధాని వెంకట్,ముత్యాల అనిల్ కుమార్, దీపక్ రెడ్డి,గంజాల రాంసన్, హైకోర్టు న్యాయవాది శింగంశెట్టి రామచంద్రరావు, శింగంశెట్టి శివ నాగేశ్వరి,కెల్లాయ్స్ కార్యాలయ మేనేజర్ పోలవరపు చైతన్య,పోలవరపు ఇంధిరా ప్రియదర్శిని తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రతిభ ఉన్న క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తాం

**యువతకి ఏ అవసరం వచ్చిన నేను మీకు అండగా - రామసేన అధ్యక్షులు,బీజేపీ నేత కంబాల శ్రీనివాసరావు**



**గోకవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ప్రతిభ ఉన్న క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం అందిస్తామని, విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు,భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. దేవీపట్నం మండలం పెద్దభీంపల్లి గ్రామం ఆర్ అండ్ ఆర్ కాలనీ వద్ద సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ఏజెన్సీ క్రికెట్ మండల లెవెల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంబాల శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో ప్రతిభ కనబరచాలని, క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు. ముంపు గిరిజన గ్రామాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారం అందిస్తానన్నారు. యువతకి ఏ అవసరం వచ్చిన తన వద్దకు వస్తే సహాయం చేస్తానన్నారు. ఈ సంక్రాంతి పండగ ప్రతి ఒక్కరు ఆనందంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం టోర్నమెంట్ లో గెలుపొందిన . విన్నర్స్ కు పదివేలు,రన్నర్స్ కు ఐదువేలు రూపాయలు నగదును బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవిపట్నం ఎస్.ఐ కే షరీఫ్,రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర,తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథ రావు శర్మ,కట్టా కళ్యాణ్, దాసరి ధర్మరాజు, జనసేన మండల అధ్యక్షులు రాయుడు,గ్రామస్తులు యువత, తదితరులు పాల్గొన్నారు.

### బొమ్మన 'బుట్టబొమ్మ' ఆధ్వర్యంలో
## సంక్రాంతి సంబరాలు






**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** మద్దిలపాలెం సమీపంలో ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయం ఎదుట ఇటీవల ప్రారంభించిన బొమ్మన వారి బుట్ట బొమ్మ శారీ స్టోర్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.

గంగిరెద్దుల ఆశీర్వ చనా లు పొంది, సంప్రదాయ బద్ధంగా వేడుకను నిర్వ హించారు. ఈ సందర్భంగా బొమ్మన వస్త్ర సంస్థ అధినేత బొమ్మన సత్యరాజ్ కుమార్ మాట్లాడుతూ వస్త్ర వ్యాపారం లో సుధీర్ఘ కాలంగా తెలుగు ప్రజల మన్ననలు పొందడం ఆనంద దాయకంగా ఉంద న్నారు. ప్రతిఏటా సంక్రాంతి సంబరాలు షోరూం ప్రాం గణంలో నిర్వహించటం ఆనవాయితీ అన్నా రు. బొమ్మన సునీత మాట్లాడుతూ మహిళలు మెచ్చే శారీ కలెక్షన్ లు బుట్ట బొమ్మ శారీ స్టోర్ లో అందుబాటు ధర ల్లో లభిస్తాయన్నారు. ఈ కార్యక్ర మంలో బొమ్మన మణిరాజ్ మాట్లాడుతూ తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ సంప్రదాయ చేనేత వస్త్రాలకు ప్రాధాన్యతను ఇస్తూ తమ వ్యాపారం కొనసాగిస్తున్నా మన్నారు. బొమ్మన యువరాజ్ మాట్లాడుతూ విశాఖ లో 4 దశాబ్దాలు గా బొమ్మన షో రూం ల శాఖలను ప్రజలు ఆదరి స్తున్నారని, నాణ్యతతో కూడిన నమ్మకమైన వ్యాపా రాన్ని నిరంతరం కొన సాగిస్తామని తెలిపారు. అ నంతరం కష్టమర్లకు సంప్రదాయ పిండి వంటకాలను అందజేశారు.

## రాజ్యాంగాన్ని పరిరక్షించండి : దండి ప్రియాంక

కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి జై బాపూజీ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం ఇసుకతోట, అంబేద్కర్ కాలనీలో రాజ్యాంగాన్ని పరిరక్షించండి, ప్రజా స్వామ్యాన్ని కాపాడండి అని స్థానిక ప్రజలకు ఆమె కరపత్రాలు పంచారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ‰% ఫాసిస్ట్ విధానాలను పాటిస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఎప్పుడు రాజ్యాంగం పై దాడి చేస్తూనే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమం కార్యక్రమంలో పార్టీ నాయకులు జగన్ మురారి, మని, నాగరాజు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

### యువత క్రీడలలో రాణించి
# ఉన్నత శిఖాలకుఎదగాలి

**- సి.ఐ జె.అర్.రవికుమార్**
**- మండల లెవెల్ వాలీబాల్ టోర్న మెంట్ లో విజయం**
**- విన్నర్ టీమ్ నేలకోట టీమ్ కు మొదటి నగదు బహుమతి అందజేసిన ఎస్ఐ.కె.షరీఫ్, సర్పంచ్ కోసులక్ష్మణ్.**



**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:**
మండల లెవెల్ వాలీబాల్ టోర్న మెంట్ లో విజయం సాధించిన సందర్భంగా ఆదివాసి జేఏసీ దేవీ పట్నం మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు మాట్లాడుతూ దేవీపట్నం మండలం,రంపచోడవరం నియోజకవర్గం, ఇందుకూరు రెవెన్యూ గ్రామంలోని ముత్యాలమ్మ తల్లి గుడి వెనుక ఎంపీపీ స్కూల్ ఎదురుగా ఉన్న ప్లే గ్రౌండ్లో క్రిస్ మస్,నూతన సంవత్సర,సంక్రాంతి పండుగ సందర్భంగా మండల లెవెల్ వాలీబాల్ టోర్నమెంట్ ఈ నెల ఎనిమిదో తేదీ నుండి పదమూడో తేదీ వరకు ఆరు రోజుల పాటు జరిగిన వాలీ బాల్ టోర్న మెంట్లో విన్నర్ గా గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా ప్రైజ్ మనీ పదివేల రూపాయలు నేల కోట వాలీబాల్ టీమ్ కు ఎస్ఐ.కె.షరీఫ్ చేతుల మీదుగా అందజేశారు. రెండో బహుమతి ప్రైజ్ ఐదు వేల రూపాయలు ఇందుకూరు రన్నర్ టీమ్ కు అందజేశారు. మూడో బహుమతి పోత వరం వాలీ బాల్ టీమ్ కు ప్రైజ్ మనీ మూడు వేల రూపాయలుకు అందజేశారు. వాలీ బాల్ టీమ్స్ కు షీల్డ్స్ అందజేశారు. ఈ మండల లెవెల్ వాలీబాల్ టోర్నమెంట్ కు మొదటి,రెండోవ,మూడోవ బహుమతులు మరియు షీల్డ్స్ కీర్తిశేషులు సిద్ధ బత్తుల భాస్కర్ రావు,సిద్ధ బత్తుల శశి రేఖ,గొడ్డలి సత్యనారాయణ, సింబోతుల నాగ కుమారి,దూసరి బాబు రావు జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాలీ బాల్ టీమ్స్ ఆర్గనైజర్ ఎస్.రవి,ఎస్.పండు, డి.శ్రీనివాసరావు,ఎం.గౌరీ శంకర్,డి.హరి బాబు,ఈరేటి నాగర్జన,ఎం.బాబురావు, సర్పంచ్ కోసు లక్ష్మణ్,ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్,ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారంరామన్న దొర,ఈరేటి వరలక్ష్మి,సిద్ధ బత్తుల అనిల్ కుమార్,చాపిరెడ్డి జ్యోతి, సింబోతుల దుర్గా ప్రసాద్ మరియు పోలీస్ సిబ్బంది,అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.



# బాలీవుడ్‌లో తనదైన ముద్ర వేసిన వాణికపూర్

బాలీవుడ్‌లో తనదైన ముద్ర వేసిన ప్రతిభావంతులైన నటి వాణి కపూర్, తన ఆకర్షణ మరియు బహుముఖ ప్రజ్ఞతో ప్రేక్షకులను ఆకర్షిస్తూనే ఉంది. శుద్ధ్ దేశీ రొమాన్స్, బెల్ బాటమ్, చండీగఢ్ కరే ఆషికీ, మరియు షంషేరా వంటి చిత్రాలలో తన నటనకు పేరుగాంచిన వాణి అనేక రకాల పాత్రలలో తన నైపుణ్యాలను నిరూపించుకుంది. పరిశ్రమలో ఆమె ప్రయాణం 2013లో ప్రారంభమైంది మరియు అప్పటి నుండి, ఆమె బాలీవుడ్ దృశ్యంలో అత్యంత ఆశాజనక నటీమణులలో ఒకరిగా మారింది. తాజాగా వాణి తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ అందమైన క్షణాన్ని అభిమానులతో పంచుకున్నారు. ఫోటోలో, ఆమె ఒక అద్భుతమైన దుస్తులలో ప్రకాశవంతంగా కనిపించింది, ఆమె స్వీయ-సంరక్షణను స్వీకరించినప్పుడు ఆమె జుట్టు అందంగా ప్రవహిస్తుంది. ఆమె క్యాప్షన్ ఆమె ఆనందం మరియు సానుకూలతను ప్రతిబింబిస్తుంది, ఆమె తన సమయాన్ని ఎంతగా ఆస్వాదిస్తున్నదో మరియు తన కోసం కొంత సమయం తీసుకుంటోందని ఆమె వ్యక్తం చేసింది. ఫోటోలో వాణి యొక్క అప్రయత్నమైన అందం మరియు దయ ఆమె అనుచరులను విస్మయానికి గురి చేసింది. చాలా మంది ఆమె మెరుస్తున్న రూపాన్ని మరియు రిఫ్రెష్ శక్తిని ప్రశంసిస్తూ వ్యాఖ్యలు చేసారు. తన అభిమానులతో ఆనందకరమైన క్షణాలను పంచు కోవడంలో వాణి కపూర్ నిబద్ధత ఆమెను మరింత సాపేక్షంగా మరియు మెచ్చుకునేలా చేసింది. ఆమె తన నటనా జీవితంలో అభివృద్ధి చెందుతూనే ఉంది, అభిమానులు ఆమె తదుపరి ప్రాజెక్ట్‌ల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆమె కొత్త పాత్రలలో ఎదగడం మరియు ప్రకాశిస్తుంది.

## డాకు మహారాణులు
# స్పెషల్ అట్రాక్షన్..!



బాలకృష్ణ, బాబీ కాంబోలో వచ్చిన డాకు మహారాజ్ సినిమాకి ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ దక్కింది. సినిమాకు అన్ని చోట్ల డీసెంట్ ఓపెనింగ్ కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే చిత్ర యూనిట్ సభ్యులు సినిమా హిట్ అంటూ సక్సెస్ మీట్ ఏర్పాటు చేశారు, సినిమా యూనిట్ సభ్యులు అంతా సక్సెస్ పార్టీ చేసుకున్నారు. త్వరలో అనంతపురంలో భారీ ఎత్తున విజయోత్సవ వేడుక జరుపుకుంటామని అధికారికంగా నిర్మాత నాగవంశీ ప్రకటించాడు. సినిమాలో బాలకృష్ణ యాక్షన్ సన్నివేశాలతో పాటు ముగ్గురు ముద్దుగుమ్మలు చాలా స్పెషల్‌గా నిలిచారంటూ సినీ విశ్లేషకులతో పాటు ప్రేక్షకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సినిమాలో మెయిన్ హీరోయిన్‌గా ప్రగ్యా జైస్వాల్ కనిపించింది. సినిమాలో ఆమె పాత్ర నిడివి కొంత సమయం అయినా కీలకమైన డాకు సన్నివేశాల్లో ఆమె కనిపించడం వల్ల ఆకట్టుకుంది. ప్రగ్యా జైస్వాల్ మెయిన్ లీడ్ హీరోయిన్ అయినా ఫస్ట్ హాఫ్ మొత్తం బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌతేలా అందంతో మెప్పించింది. పోలీస్ ఆఫీసర్‌గా ఊర్వశి రౌతేలా కనిపించింది. ఆ సన్నివేశాల్లో ఊర్వశి అదరగొట్టింది. ఒకటి రెండు యాక్షన్ సన్నివేశాల్లోనూ తన సత్తా చాటింది. ఇక దబిడి దిబిడి సాంగ్‌తో మతి పోగొట్టింది.

## సంక్రాంతికి వస్తున్నాం..
# హైదరాబాద్‌లో అదిరే క్రేజ్ !




విక్టరీ వెంకటేష్ ప్రధాన పాత్రలో నటించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా భారీ అంచనాల మధ్య సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్ పై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. సినిమా కోసం ట్రైలర్, పాటలతో క్రేజ్‌ను పెంచిన చిత్రబృందం, ప్రస్తుతం అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారా ప్రేక్షకుల హృదయాలను దోచేస్తోంది. హైదరాబాద్ నగరంలో సినిమా టికెట్ల కోసం భారీ డిమాండ్ ఉంది. విడుదల తేదీ సమీపిస్తున్నకొద్దీ థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్స్ మరింత వేగంగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ ఈ సినిమాపై చాలా ఆసక్తిగా ఉన్నారు. వెంకటేష్ సినిమాలకు ఉండే ప్రత్యేకమైన ఫాలోయింగ్ వల్ల, టికెట్లు వేగంగా అమ్ముడవుతున్నాయి. అడ్వాన్స్ బుకింగ్స్ విషయంలో హైదరాబాద్‌లోని ప్రధాన థియేటర్లలో సంక్రాంతికి వస్తున్నాం హవా స్పష్టంగా కనిపిస్తోంది. పలు థియేటర్లలో మొదటి రోజు షోలు అన్ని హౌస్‌ఫుల్ అయ్యాయి. మరికొన్ని థియేటర్లలో టికెట్లు వేగంగా అమ్ముడవుతుండటంతో, థియేటర్ యాజమాన్యాలు అదనపు షోలు పెంచే ఆలోచనలో ఉన్నారు. హైదరాబాద్‌లోని ఏఎంబీ సినిమాస్ (13/13), ఏఏఏ సినిమాస్ (12/12), పీవీఆర్ నెక్సస్ (14/14), ప్లాటినమ్ గచ్చిబౌలి (15/15) వంటి ప్రధాన థియేటర్లలో అన్ని షోలు ఇప్పటికే హౌస్‌ఫుల్ అయ్యాయి. దీన్నిబట్టి సినిమాపై ప్రేక్షకుల్లో క్రేజ్ ఏ స్థాయిలో ఉంది అర్థమవుతుంది. అలాగే పీవీఆర్ ఆర్‌కే సినీప్లెక్స్, గోకుల్ థియేటర్ వంటి ప్రదేశాల్లో కూడా టికెట్లు వేగంగా అమ్ముడవుతున్నాయి. ఇటువంటి స్పందన చూసి ట్రేడ్ అనలిస్టులు సినిమాకు ఓపెనింగ్ డే భారీ వసూళ్లు వస్తాయని భావిస్తున్నారు.

## సంజూ ఇన్.. పంత్ ఔట్!
# భారత జట్టు ఇదే !



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 బరిలోకి దిగే జట్లను ఇప్పటికే ఆయా క్రికెట్ బోర్డులు ప్రకటించాయి. జనవరి 12 నాటికే ప్రాబబుల్స్ జట్లను ప్రకటించాల్సి ఉంది. అయితే బీసీసీఐ మాత్రం ఇప్పటి వరకు భారత జట్టును ప్రకటించలేదు. ఇప్పటికే ఈ విషయమై బీసీసీఐ.. ఐసీసీ నుంచి స్పెషల్ పర్మీషన్ తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. జనవరి 19లోగా భారత జట్టును ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా, వెటరన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ల ఫిట్‌నెస్ టెస్ట్‌ల రిపోర్ట్‌ల కోసమే వేచి చూస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు జట్టులో ఎవరికి అవకాశం దక్కుతుందా? అనేది ఆసక్తికరంగా మారింది.పంత్‌కు రెస్ట్ ఇవ్వాలి.. టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ఈ టోర్నీలో బరిలోకి దిగే భారత జట్టును అంచనా వేసాడు. ఆశ్చర్యకరంగా రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజాలకు అవకాశం దక్కదని అభిప్రాయపడ్డాడు. తన యూట్యూబ్ చానెల్ వేదికగా టీమిండియా ఎంపిక గురించి మాట్లాడిన భజ్జీ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'నా అభిప్రాయం ప్రకారం వికెట్ కీపర్‌గా సంజూ శాంసన్ లేదా రిషబ్ పంత్‌ల్లో ఒకరిని తీసుకోవాలి. నా అభిప్రాయం ప్రకారం సంజూ శాంసన్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. ఎందుకంటే సౌతాఫ్రికాలో అతనే మెరుగ్గా రాణించాడు. రిషభ్ పంత్ కూడా ఆస్ట్రేలియాలో రాణించాడు. కానీ అది సుదీర్ఘ పర్యటన. కాబట్టి అతనికి విశ్రాంతి ఇచ్చినా ఎవరూ పెద్దగా పట్టించుకోరు. రవీంద్ర జడేజా స్థానంలో అక్షర్ పటేల్‌ను ఆడించాలి. స్పిన్నర్లుగా యుజ్వేంద్ర చాహల్, కుల్దీప్ యాదవ్‌లను ఎంచుకోవాలి. కుల్దీప్ యాదవ్‌కు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. పేస్ ఆల్‌రౌండర్లుగా హార్దిక్ పాండ్యాతో పాటు నితీష్ కుమార్ రెడ్డిని తీసుకోవాలి. టీ20ల్లో వరుసగా రెండు శతకాలు బాదిన తిలక్ వర్మకు కూడా అవకాశం ఇవ్వాలి.

# దక్షిణాఫ్రికా కెప్టెన్‌గా బవుమా



మినీ ప్రపంచకప్‌గా భావించే ఛాంపియన్ ట్రోఫీకి దక్షిణాఫ్రికా క్రికెట్‌బోర్డు జట్టును ప్రకటించింది. ఫిబ్రవరిలో పాకిస్తాన్, దుబాయ్ వేదికలుగా జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుండగా.. దక్షిణాఫ్రికా జట్టు బవుమా నాయకత్వంలో బరిలోకి దిగనుంది. గాయాలతో జాతీయ జట్టుకు దూరమైన ఫాస్ట్ బౌలర్లు లుంగీ ఎంగిడీ, అన్రిచ్ నోర్జేను సైతం ఎంపిక చేసింది. జట్టుల్లో ఐదుగురు ఫాస్ట్ బౌలర్లు, ముగ్గురు స్పిన్నర్లకు అవకాశం ఇచ్చింది. బవుమా నాయకత్వంలో దక్షిణాఫ్రికా ప్రపంచ టెస్ట్ చాంపియన్ షిప్(డబ్ల్యుటిసి) ఫైనల్‌కు చేరుకుంది. ఈ క్రమంలో చాంపియన్స్ ట్రోఫీలోనూ టీమ్ కప్ నెగ్గాలని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. చాంపియన్స్ ట్రోఫీలో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, ఆఫ్ఘనిస్తాన్‌తో కలిసి గ్రూప్-బిలో ఉంది. ఫిబ్రవరి 19న చాంపియన్స్ ట్రోఫీ మొదలుకానుండగా%ొ% ప్రొటీస్ జట్టు తొలి మ్యాచ్‌ను 21న కరాచీలో ఆఫ్ఘనిస్తాన్‌తో తలపడుతుంది. ఆ తర్వాత 25న రావల్పిండిలో ఆస్ట్రేలియాతో, మార్చి 1న ఇంగ్లండ్‌తో గ్రూప్ దశ మ్యాచ్‌లు ఆడుతుంది.

**జట్టులోకి ముగ్గురు స్పిన్నర్లు.. ఐదుగురు ఫాస్ట్ బౌలర్లు.. :** ఉపఖండం పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని దక్షిణాఫ్రికా సెలెక్టర్లు ముగ్గురు స్పిన్నర్లతో పాటు ఐదుగురు ఫాస్ట్ బౌలర్లను ఎంపిక చేశారు. ఇటీవల గాయపడ్డ ఫాస్ట్ బౌలర్ నాండ్రే బర్గర్ జట్టులో చోటు దక్కలేదు. దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు జట్టులో ఎక్కువ మంది ఆల్‌రౌండర్లను ప్రాధాన్యం ఇచ్చింది. ఈ క్రమంలోనే రీహాబిలిటేషన్‌లో ఉన్న వియాన్ ముల్డర్‌కు సైతం ఎంపిక చేసింది. శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో చేతికి గాయమైంది. ఇటీవల పాకిస్థాన్‌తో జరిగిన రెండో టెస్టుకు అందుబాటులోకి వచ్చాడు. తాజాగా ఫియోజియో గ్రీన్ సిగల్ ఇవ్వడంతో చాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక చేసింది. జట్టులో మహారాజ్, షాంసి ఇద్దరు స్పిన్నర్లను ఎంపిక చేయగా.. మార్క్‌రమ్ పార్ట్‌టైమ్ స్పిన్నర్‌గా ఉపయోగపడతాడు. ఎన్గిడీ, నోర్జే, రబాడా, ముల్డర్ ఫాస్ట్ బౌలర్ల కేటగిరిలో ఎంపిక చేసింది. జట్టు: బవుమా(కెప్టెన్), జోర్జీ, జాన్సెన్, క్లాసెన్, మహారాజ్, మార్క్‌రమ్, మిల్లర్, ముల్డర్, ఎన్గిడీ, నోర్జే, రబాడా, రికెల్టన్, షాంసి, స్టబ్స్, వాన్ డెర్ డస్సెన్.

# అల్కరాజ్, జకోవిచ్ సునాయాసంగా..



ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ పురుషుల సింగిల్స్‌లో కార్లోస్ అల్కరాజ్, నొవాక్ జకోవిచ్ సునాయాసంగా విజయాన్ని సొంతం చేసుకున్నారు. సోమవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో అల్కరాజ్ 6-1, 7-5, 6-1తో కజకిస్తాన్‌కు చెందిన షెవ్‌ఛెవ్‌నికోను చిత్తుచేశాడు. రెండోసెట్ మినహా.. మిగిలిన సెట్లు ఏకపక్షంగా కైవసం చేసుకున్నాడు. ఇక 24 గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల విజేత నొవాక్ జకోవిచ్ 4-6తో తొలి సెట్‌ను కోల్పోయినా.. ఆ తర్వాత 6-3, 6-4, 6-2తో మిగిలిన మూడుసెట్లను కైవసం చేసుకొని రెండోరౌండ్‌కు చేరాడు. ఇక 10వ సీడ్ డిమిట్రోవ్(ఇటలీ) గాయం కారణంగా అనూహ్యంగా తొలిరౌండ్‌లోనే వైదొలిగాడు. డిమిట్రోవ్ 5-7, 1-2తో వెనుకబడి ఉన్న దశలో గాయంతో నిష్క్రమించాడు. ఇక ఐదుసెట్ల హోరాహోరీ పోరులో 12వ సీడ్, అమెరికాకు చెందిన టామీ పాల్ విజయం సాధించాడు. పాల్ 6-2, 3-6, 6-1, 6-7(5-7), 7-5తో కానెల్(ఆస్ట్రేలియా)ను చిత్తుచేశాడు. మరో ఆసీస్ సంచలన ఆటగాడు కిర్గియోస్ 6-7(2-7), 3-6, 6-7(2-7)తో ఫెర్‌మ్లీ(ఇంగ్లండ్) చేతిలో పోరాడి ఓడాడు. ఇతర పోటీల్లో 22వ సీడ్ కొర్డా(అమెరికా), 15వ సీడ్ డ్రాపర్(బ్రిటన్) ప్రత్యర్థులపై గెలిచి రెండోరౌండ్‌కు చేరారు.

**సీడెడ్ల ముందంజ :** మహిళల సింగిల్స్‌లో సీడెడ్ క్రీడాకారిణులు ప్రత్యర్థులపై సునాయాసంగా విజయం సాధించి రెండోరౌండ్‌కు చేరారు. 10వ సీడ్ కోలిన్స్(అమెరికా) 7-6(7-4), 6-3తో స్నిగుర్(ఉక్రెయిన్)పై, 20వ సీడ్ ముఛోవా(చెక్) 6-1, 6-1తో పొడొరొస్కా(అర్జెంటీనా)పై విజయం సాధించారు. మరో పోటీలో 7వ సీడ్ పెగూల(అమెరికా 6-3, 6-0తో ఆస్ట్రేలియాకు చెందిన జాయింట్‌ను చిత్తుచేసింది. ఇక జపాన్ సంచలనం నవోమీ ఒసాకా మూడుసెట్ల హోరాహోరీ పోరులో ఫ్రాన్స్‌కు చెందిన గార్షియాను చిత్తుచేసింది. ఒసాకా 6-3, 3-6, 6-3తో గార్సియాపై గెలిచింది. ఇక 2వ సీడ్ ఇగా స్వైటెక్(పోలండ్) 6-3, 6-4తో సినికోవా(చెక్)ను, 27వ సీడ్ పావెంచికోవా(రష్యా) 6-4, 4-6, 6-3తో యువాన్(చైనా)ను ఓడించి రెండోరౌండ్‌లోకి ప్రవేశించారు.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com